VISALAANDHRA, VIJAYAWADA, Phone 376

* * * Regd No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 15 సంచిక 250 | విజయవాడ 13-12-1965 సోమవారం | 4 పేజీలు 8 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు. 31 00	రు. 34 00
ఆరు మాసాలు	15 : 50	17 00
మూడు మాసాలు	7 : 75	8 50
ఒక మాసం	2: 65	2 90

అల్లప్పుడు వాడండి
డిస్ట్రిబ్యూటర్స్
నాగేశ్వర్ స్టోర్స్
P.O.Box 64
విజయవాడ-1.
C.S.C.
QUALITY SHOES
ఈ దిగువ జిల్లాలకు
గుంటూరు, కృష్ణా, వెస్టు & ఈస్టు
గోదావరి, వైజాగ్, శ్రీకాకుళం, బరంపురం

విశాఖలో ఉక్కుఫ్యాక్టరీ స్థాపనకై ప్రధానికి అఖిలపక్ష కమిటీ విజ్ఞప్తి

జెక్ సాయంతో యంత్ర పరికరాల పరిశోధనాసంస్థ

బెంగుళూరువద్ద

బెంగుళూరు, డిసెంబరు 12

బెంగుళూరు సమీపంలో జెక్ సహకారంతో కేంద్ర ప్రభుత్వం నిర్మించి ఒక యంత్ర పరికరాల యినిస్టిట్యూట్‌కు దేవ కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ టి. యన్. సింగ్ లాంచన పూర్వకంగా ప్రారంభోత్సవం చేయబోతున్నారు.

ఈ సంస్థను యంత్ర పరికరాలకు సంబంధించిన సాంకేతిక సమస్యల అధ్యయనం కోసం, శిక్షణకోసం ఏర్పాటుచేశారు. ఇక్కడ వివిధ యంత్ర పరికరాల నమూనాలను గూడా తయారుచేస్తారు.

జెక్ ప్రభుత్వం యీ సంస్థ కోసం 60 లక్షల రూపాయల సాయం మిచ్చింది. ఈ మొత్తంలో తన నిపుణుల సహాయాన్నీ, వివిధ యంత్రాలనూ, ప్రయోగశాలకు సమకూర్చుతుంది.

మన దేశంనుండి వెళ్ళే 28 గురు అధ్యయనకులు 1.2 సంవత్సరాలపాటు తమ దేశంలో సాంకేతిక శిక్షణ యిచ్చేటందుకు గూడా జెక్ ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఈ ఒప్పందం ప్రకారం యిప్పటికి 13 మంది జాతీయశిక్షణ పొంది వచ్చి యీసంస్థలో పనిచేస్తున్నారు. వీరు గాక మరో ఆరుగురు జెక్ సాంకేతిక నిపుణులు గూడా యిక్కడ పనిచేస్తున్నారు.

కేంద్రధోరణివల్ల రాష్ట్రాలమధ్య వివాదాలు రేకెత్తగలవని వివరణ

హైదరాబాద్, డిసెంబరు 12

అయిదవ ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకు విశాఖ పట్టణమే అన్నిటికన్న తగిన స్థలమని ఆంగ్లో అమెరికన్ నిపుణులు చేసిన సిఫార్సును కేంద్ర ప్రభుత్వం ఆమోదించి, ఎట్టి వివాదానా లేకుండా తన నిర్ణయాన్ని ప్రకటించాలని నేడిక్కడ అఖిలపక్ష కమిటీ ప్రధాని శాస్త్రికి మెమొరాండం సమర్పించింది.

ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయం ప్రకటించడంలో ఆగు చేస్తున్నందు వల్ల ఇప్పటికే వివిధ రాష్ట్రాల మధ్య వివాదాలు తలెత్తాయనీ, ఇంకా జాప్యం చేయటం కల్ల ఈ వివాదాలు మరింత పెచ్చరిల్లగలవని కమిటీ హెచ్చరించింది.

ఈ అఖిలపక్ష కమిటీలో ఉభయ కాపక్షాలలోని ప్రముఖ నాయకులు వున్నారు.

కార్మికులకు పెన్షన్ పథకం

న్యూఢిల్లీ, డిసెంబరు 11

ఉద్యోగులకు పదవీ విరమణ కాలంలో చెల్లించే ప్రావిడెంట్‌ఫండ్‌లో కొంతభాగాన్ని పెన్షన్‌రూపంలో ఇచ్చే అవకాశాన్ని గురించి పరిశీలించేందుకు ఒక అధ్యయన బృందాన్ని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ అధ్యయనబృందంలో పాలక ధర్మకర్తల అధికారులు ఉన్నారు.

విదేశాలపై ఆధారపడితే అవిన విధానానికి చేటు

శ్రీ గోరే ప్రసంగం

త్రిచూర్, డిసెంబరు 11

భారతదేశం ఆహార ధాన్యాలకోసం, రక్షణ సామాగ్రికోసం విదేశాలపై ఆధారపడి సుదీర్ఘకాలం అలీన విదేశాలు విధానాన్ని సక్రమంగా పాటించడం సాధ్యం కాదని ప్రజా సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ యస్. వి. గోరే నేడిక్కడ బహిరంగ సభలో మాట్లాడుతూ అన్నారు.

పాకిస్తాన్‌కు అమెరికా సరఫరా చేసినందుకు అమెరికాను భారతదేశం నిందిస్తున్నది. అదే సమయంలో భారతదేశం ఆహార ధాన్యాలకోసం అమెరికాను ప్రార్థిస్తున్నది. ఈ పరిస్థితి భారతదేశాన్ని చిక్కుల్లో పెట్టుతున్నది. అలీన విదేశాలు విధానాన్ని సక్రమంగా అమలు జరపడానికి ఆటంకాలు కల్పిస్తున్నది అని ఆయన అన్నారు.

పాక్-చైనాల దురుద్దేశాలను, దుర్వ్యవహారాలను తక్కువగా అంచనా వేయటంవల్ల ప్రస్తుత అనిశ్చిత్త, గందరగోళ, పరిస్థితి నిర్మరిందని ఆయన అన్నారు. కనీసం ఇప్పుడైనా కాంగ్రెస్ ప్రభుత్వం సక్రమమైన విధానాన్ని అమలు జరిపితే ప్రస్తుత క్లిష్టపరిస్థితులనుండి బయటపడగలుగుతాం అని ఆయన అన్నాడు.

పాక్-చైనాలతో వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలంటూ, మార్క్సిస్టు-కమ్యూనిస్టులు చేస్తున్న ప్రతిపాదనలను ఆయన సమర్థించాడు.

భారత దేశంలాంటి కామన్ దేశం, ఇతరుల భూభాగాలు తనకు కావాలని భారతదేశం అత్యాశపడోపోవటం లేదు. కొంత భూభాగాన్ని వదలుకొనటంద్వారా ఆ దేశంతో శాంతియుత పరిష్కారం చేసుకోవాలని మార్క్సిస్టు-కమ్యూనిస్టుపార్టీ, వారి మిత్రులు చెబుతున్నారు. మనం కొంత భూభాగాన్ని వారికివ్వ నిశ్చయించుకుంటే, మరికొంత భూభాగాన్ని ఇస్తేనే వారు కోరతారు తప్పితే మనమన్నాలు పరిష్కరించవలసిరావు అని శ్రీ గోరే అన్నాడు.

నాగార్జున సాగర్‌కు ప్రధాని పయనం

విమానాశ్రయంలో ప్రముఖుల వీడ్కోలు

హైదరాబాదు, డిసెంబరు 12

ఆంధ్ర రాజధానిలో నిన్నటి తమ కార్యక్రమాలు ముగించుకొని ప్రధాని శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డితోసహా ఈ రోజు ఉదయం విమానంలో నాగార్జునసాగర్‌కు బయలుదేరి వెళ్ళారు. బేగంపేట విమానాశ్రయంలో నగర మేయర్ శ్రీమతి నరోజినీ పుల్లారెడ్డి, హైకోర్టు న్యాయమూర్తులు, మంత్రులు అధికారులు, అనధికారులు వారికి వీడ్కోలిచ్చారు.

నాగార్జున సాగర్ నుండి ప్రధాని రాజమండ్రికి, విశాఖపట్టణానికి వెళ్తారు.

సూడాన్ కమ్యూనిస్టుపార్టీ ఆఫీసులకు సీళ్లు

ఖార్తూమ్, డిసెంబరు 11

ఇక్కడవున్న కమ్యూనిస్టుపార్టీ ఆఫీసులకు సూడాన్ పోలీసులు నేడు సీళ్ళువేసి, ఆయా ప్రాంతాలలో గార్డులను వుంచారు. సూడాన్ కమ్యూనిస్టుపార్టీని నిషేధిస్తూ జాతీయతనెత్తి దట్టం చేసిన నిషేధం పాలనలకు విరుద్ధమే.

తూర్పుగోదావరిజిల్లా గొల్లప్రోలు గ్రామ కమ్యూనిస్టుపార్టీ సభ్యులు పాలభూతివరులు పార్టీ నిధికి వరికోతకోసినప్పటి దృశ్యం

బీడీ, చుట్టల పరిశ్రమను క్రమబద్ధంచేసే బిల్లు

రాజ్యసభలో కార్మికమంత్రిచే ప్రతిపాదన

న్యూఢిల్లీ, డిసెంబరు 11

దేశ వ్యాపితంగా బీడీ సిగార్ పరిశ్రమ స్థితిగతులను క్రమబద్ధం చేసేటందుకు ఉద్దేశించిన ఒక బిల్లును కేంద్ర కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య నేడు రాజ్యసభలో ప్రవేశపెట్టారు.

దేశ మంతటా వ్యాపించివున్న యీ పరిశ్రమను సంబంధించిన అనేక రాష్ట్రప్రభుత్వాలన్నా యీ పరిశ్రమ ఒకచోటినుండి మరోచోటికి లేకగా తరలిపోవడానికి వీలైన సౌకర్యం కావడంవల్ల, రాష్ట్రీయ దట్టాలు వత్తిడివలా ఇబ్బందిగా వుంది. ఈ యిబ్బందులను తొలగించే కోసం కేంద్ర దట్టం ఒకటి అవసరమని చాలా కాలంగా కార్మికోద్యమం ఆందోళన చేస్తూవుంది.

ఈ బిల్లులో కాంట్రాక్టు పనివారి పద్ధతి, ఫ్యాక్టరీల లైసెన్సింగు, పనివారి ఆరోగ్యం, పనిగంటలు, విశ్రాంతి, శెలవులు, ముడి సరుకులు, వీటి సంబంధించిన అంశాలు వున్నవి.

మంత్రి వివరణ

బిల్లును ప్రవేశపెడుతూ శ్రీ సంజీవయ్య యీ పరిశ్రమలో పనివారి స్థితిగతులు బాగా సంతృప్తికరంగా లేవని చెప్పారు. ఫ్యాక్టరీచట్టం పరిశ్రమకు వర్తించకపోవటం వల్ల పరిశ్రమ యజమానులు తమ ఫ్యాక్టరీలను చిన్నచిన్న భాగాలుగా విడగొట్టి అదనపు తనుకు వర్తించ కుండా చేసుకుంటున్నారని ఆయన చెప్పారు.

ఈ పరిశ్రమలో కాంట్రాక్టు పద్ధతి అక్రమాలకు యిచ్చి పనివారిచేత యిష్టమొచ్చిన పని చేయించే పద్ధతులుగూడా విస్తారంగా వుంది. అందుకని యజమాని - పనివారి సంబంధాలను యీ పరిశ్రమకు వర్తించేలా మరింత సమర్థవంతగా నిర్వహించాల్సి వుంది.

ఇక చాలా సులువుగా ఒక చోటినుండి మరోచోటికి తరలించడానికి వీలైనపరిశ్రమ. అందువల్ల కార్మిక చట్టాలను వర్తింపజేయడం చాలా యిబ్బందిగా వుంటున్నది. కార్మికులు గూడా అంత సంతృప్తిలోగాలేరు. అందువల్ల వారు తమ ప్రయోజనాలను తగ్గుపరంగా కాపాడుకోలేని స్థితిలోవున్నారు.

ఈ పనిని సంతృప్తికరమైన పద్ధతిలో, ఈ పరిశ్రమను క్రమబద్ధంచేసే ఒక కేంద్రచట్టం అవసరం అని మంత్రి చెప్పారు.

బీహార్ డివెన్యూల నిరాహార వ్రతం

డిసెంబరు 13 నుండి

పాట్నా, డిసెంబరు 12

బీహార్‌రాష్ట్రప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో గల కమ్యూనిస్టు, ఇతర రాజకీయ పక్షాల కార్యకర్తలు రేపటినుండి నిరాహార వ్రతాన్ని ప్రారంభించనున్నారు.

రాజకీయ ఖైదీల కిచ్చే సౌకర్యాల నన్నిం రేపటినుండి నిరాహార వ్రతాన్ని ప్రారంభించనున్నారు.

ఈ రాజకీయ ఖైదీలందరూ బీహార్ ఆహార ఆందోళనోద్యమ సందర్భంగా అరెస్టయ్యారు.

విజయవాడ సిటీ బస్ ప్రయాణీకుల సదస్సు

ప్రయాణీకుల ఇబ్బందులు చర్చించేందుకై

విజయవాడ, డిసెంబరు 11

సిటీ బస్సుల సంఖ్య పెంచనందువల్ల పట్టణంలో ప్రజలకు చాలా యిబ్బంది కలుగుతున్నదనీ, సదస్సును చర్చించి తగు చర్యలు తీసుకోవడానికై త్వరలో సిటీ బస్సు ప్రయాణీకుల సదస్సు జరపాలని విజయవాడ పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం నిర్ణయించింది.

ఈనెల 10 న శ్రీ కె. కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశంలో "నిత్య జీవితావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి పేద మధ్య తరగతి ప్రజలు తల్లడిల్లడం చేస్తున్న స్థితి రోజు రోజుకు పెడగుడబడ్డ కార్యవర్గం తీవ్రాందోళనను వ్యక్తపరిచింది. జీవితావసర వస్తువులను నిర్ణీతమైన ధరలకు సరఫరా చేసేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ తీర్మానించింది.

సిటీ బస్సులసంఖ్య పట్టణంలో ఏమాత్రం పెంచనందునగా, అవసరమైన కొత్తరూటు వేయనందునగా, పట్టణంలోని వివిధప్రాంతాలలోని ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు రాకపోకలకు విపరీతమైన యిబ్బందులు గురి అవుతున్నా, ఈ విషయంపై అనేక సార్లు విజ్ఞప్తులు చేసినా, యింతవరకు ప్రభుత్వం అవసరమైన ఉత్తర్వులు జారీచేయకపోవడంపట్ల కమిటీ తీవ్రనిరసనను తెలియచేస్తూంది.

ప్రజల రాకపోకలకు సౌకర్యాలు కల్పించటకుగాను అవసరమైన కొత్తరూట్లు ప్రారంభించుటకు ప్రభుత్వం ఒత్తిడి తెచ్చుటకుగాను సిటీబస్సు ప్రయాణీకుల సదస్సు త్వరలో జరపాలని, యీ సమస్యపై కలసి వచ్చే వారినందరినీ కలుపుకొని జయప్రదం చేయాలని తీర్మానించింది.

ఎరువుల పరిశ్రమ స్థాపనకు అమెరికన్ల విషమ షరతులు

కేంద్రమంత్రులలో భేదాభిప్రాయాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 12

మన దేశంలో ఎరువుల పరిశ్రమాభివృద్ధికి పెద్దపెట్టున తోడ్పడగలమనే దాగ్దానాలతో అమెరికాకు చెందిన స్టాండర్డ్ ఆయిల్ ఆఫ్ ఇండియా, అమెరికన్ ఇంటర్నేషనల్ ఆయిల్ కంపెనీలంటి సుదృఢసంస్థలు, తమ ప్రయివేటు పెట్టుబడులకోసం అవసరపు సౌకర్యాలు రాబట్టుకోనేందుకు భారత ప్రభుత్వం మీద భారీ ఎత్తున ఒత్తిడులు ప్రయోగిస్తున్నవి.

ఈ రెండు కంపెనీలకు చెందిన నలుగురు ప్రముఖులు మొన్న మంగళవారంనాడు ఢిల్లీ వచ్చి, భారత ప్రభుత్వ ఉన్నతాధికారులతో మంతనాలు జరిపారు. మద్రాసులో నిర్మింపబడుతున్న నూనె పద్దతి కర్మాగారంలో లభించే నప్తా ఆధారంగా ఎరువుల పరిశ్రమను నిర్మించగలమని వారు ప్రతిపాదించారు.

వారు పెట్రోలియం మంత్రి శ్రీ హుమాయూన్‌కబీర్‌తోనూ, ఆర్థిక మంత్రి కృష్ణమాచారితోనూ, ప్రణాళికాసంఘ ఉపాధ్యక్షులు శ్రీ అశోక్ మెహతాతోను సంప్రదించారు.

వారు మద్రాసు నూనె పద్దతి కర్మాగారానికి మాత్రమే పరిమితం గాకుండా చాలా విపులమైన దర్యాప్తులో జరిపినట్లు తెలుస్తున్నది.

ఇదివరలో బెచ్‌టెల్ కంపెనీ (ఇది మరో పెద్ద అమెరికన్ ఎరువుల కంపెనీ) అడిగినలాంటి సౌకర్యాలనే వారు గూడా ప్రభుత్వాన్ని అడిగినట్లు తెలుస్తున్నది. (గతంలో బెచ్‌టెల్ కంపెనీ ప్రతిపాదనను భారత ప్రభుత్వం విరాకరించిన విషయం పాఠకులు తెలిసినదే).

ఈ అమెరికన్ పరిశ్రమాధిపతులు మన ప్రభుత్వం ముందుంచిన కోర్కెలు స్థూలంగా యి :

కాము తీసే లాభాలను, వారిని స్వదేశానికి తరలించుకుపోయేటందుకు సంపూర్ణమైన స్వేచ్ఛ వుండాలి. ధరలమీద ఏ లాంటి కంట్రోళ్ళు వుండకూడదు. ఎరువుకు చేసే పెట్టుబడిమీద, పంపిణీ, అమ్మకాలమీద తమకే పూర్తి అధికారం వుండాలి.

ఈ ప్రతిపాదనలను పెట్రోలియం శాఖ మంత్రి సుముఖత కనబరచినట్లు, అయితే ఆర్థిక మంత్రి మాత్రం వ్యతిరేకించినట్లు తెలియవస్తున్నది.

ఎరువుల డిక్టేటర్లు, ధరలు, పంపిణీ మొదలైన అంశాలపై చేస్తానన్న మంత్రివర్గ ఉపసంఘంలో యింతవరకు చోటేలేదు. ఈ ఉపసంఘంలో ఆర్థిక, హోం, ఆహార, పెట్రోలియం శాఖల మంత్రులు, ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షులూ వున్నారు.

నిజమైన ఫెడరల్ రాజ్యాంగం అవసరం

అన్నాదొరై ప్రసంగం

మైసూర్, డిసెంబరు 11

దేశంలో వాస్తవమైన ప్రయోజన కరమైన ఫెడరల్ రాజ్యాంగాన్ని నెలకొల్పేందుకు అనువుగా రాజ్యాంగ చట్టాన్ని సవరించాలని డి. యం. కె. నాయకులు శ్రీ అన్నాదొరై నేడిక్కడ రాజస్థాన్ యూనివర్సిటీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ అన్నారు.

దక్షత అంటే ఒకేవిధంగా ఉండటం కాదు. భారతదేశ మంతా ఒకే విధంగా వుండటం అనవసరం అని ఆయన అన్నారు.

భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించడానికి ఒక ప్రాంతంలోని వారు మరొక ప్రాంతంలోని సంస్కృతిని అర్థంచేసుకోవాలనన్నారు.

పదేళ్లు నుండి భారతదేశానికి, భారత దేశం నుండి విదేశాలకు విద్యార్థుల మార్పిడి చేసే మాదిరి ఇతర భారత దేశం, విదేశ భారత దేశాల మధ్య విద్యార్థుల మార్పిడి జరగాలని ఆయన అన్నారు.

హిందీని బలవంతంగా తమపై రుద్దటాన్ని వదిలేసి ప్రజలు సహకరిస్తారని, రాష్ట్రభాషల్నింటినీ అధికార భాషలుగా చేసి, ఆ భాషలు ఉన్నత ప్రమాణానికి చేరుకునే వరకు ఇంగ్లీషును అధికార భాషగా కొనసాగించాలని ఆయన అన్నారు.

దేశంలో ఒకే ప్రభుత్వం, ఒకే పతాకం, ఒకే నాయకుడు అనే నినాదాలు తన పార్టీ వ్యతిరేకిందని ఆయన అన్నారు. విభిన్న రాష్ట్రాల ప్రయోజనాలను, సంస్కృతులను పరిరక్షించ వలసి వుందని ఆయన చెప్పారు.

నవంబరునెల జీతనవ్యయ ప్రమాణమూదీ పద్నినతర్వాత ప్రభుత్వ ఉద్యోగుల కనుగుణంగా పెంచవలసివుంటుందేమో ప్రభుత్వం ఆలోచిస్తుందని కృష్ణమాచారి చెప్పారు.

రాష్ట్ర మహిళా సదస్సు ప్రారంభం

రాష్ట్రం నలుమూలలనుండి 150 మందికిపైగా ప్రతినిధుల రాక

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, డిసెంబరు 11

ఆంధ్రప్రదేశ్ మహిళా సదస్సు నేడిక్కడ ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమయ్యింది.

రాష్ట్ర నలుమూలలనుండి 150 మందికిపైగా ముఖ్య కార్యకర్తలు ఈ సదస్సులో ప్రతినిధులుగా పాల్గొంటున్నారు. ప్రారంభ సభకు దేశానికి 800 మందికిపైగా హాజరయ్యారు.

ప్రతినిధులకు ఆహ్వాన సంఘ అధ్యక్షురాలు శ్రీమతి వై. రాయుడు స్వాగతం పలికారు.

జోహరాం, శాంతి లక్ష్యంకోసం పోరాడే మహిళా కార్యకర్తలకు స్వాగతం ఇవ్వడానికి తాను గర్వపడుతున్నానని అన్నారు.

మహిళాభ్యుదయంకోసం జరిగే కృషిలో అన్ని రాజకీయ అభిప్రాయాలు కలవారి మధ్య అభిప్రాయ భేదాలకంటే ఏకభావాలే ఎక్కువ అన్నారని అందువల్ల శ్రీ జనార్దనయ్యకోసం దుర్గ మహిళా ఉద్యమాన్ని నిర్మించే దృష్టితో ఈ సదస్సు ప్రారంభం కాగలదని అన్నారు.

శ్రీమతి రాజమ్ యమ, ద్వారకాబాయి ఈ సదస్సును ప్రారంభిస్తూ తల్లులుగా ప్రపంచ శాంతి రక్షణకు మహిళలు అగ్రగాములుగా నిలవాలని కోరారు.

శ్రీమతి సాయిమ్ పెద్దకాపుతనాన్ని దూపుమాటాడి, సమస్యలను కట్టాలని ఉద్బోధించారు.

సాయిమ్ కానీనాయి ఉండి ప్రమాణం లేదని, వారిని నక్రమంగా అమలు జరిపేట్లు చూడవలసిరావాలని అన్నారు.

అమెరికా, బ్రిటిష్ సామ్రాజ్యవాదులు వచ్చినవారని తెలిపారు.

అలాగే పారిశ్రామిక కార్మికులకు ప్రసూతి పెంపువంటి సౌకర్యాలు లభ్యమయ్యాయని, ఏమైనా పారిశ్రామిక మహిళా కార్మికులు, ఉద్యోగాలు, తదితర వృత్తులలోని మహిళల హక్కులకోసం మహిళాసంఘాల కంటే ట్రేడ్ యూనియన్లే ఎక్కువశ్రద్ధ వహించి తున్నట్లున్నదని. ఇప్పటికీయిలా మహిళా సంఘాలు మహిళా గ్రామసభ సమస్యలపట్ల శ్రద్ధవహించాలని కోరారు.

దొంగతనాలు, కొన్ని మండల కంపెనీలలో మనేస్తున్న యువకులు పెండ్లిళ్ళకోసం రాదని మేనేజిమెంటు పెట్టిన ఆంక్ష పట్ల సమ్మతం కాదని కోస్తుపిన్న యిచ్చారు. ఆ రీతిన అమలుజరిగేటట్లు చూడాలని మహిళా ఉద్యమ కర్తవ్యమని పేర్కొన్నారు.

మహిళాగ్రామసభ సహకారంతో న్యాయపరమైన సహకారాన్ని ఏర్పాటుచేయడానికి యత్నించాలన్నారు.

ఉద్యోగాలు చేస్తున్న స్త్రీల సమస్యలపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వాటి పరిష్కారానికి యత్నించాలని కోరారు.

దేశ జనాభాలో సగంగా వున్న మహిళలు అభివృద్ధి కానిచో దేశం అభివృద్ధి కాదాలదని, అన్నిరంగాలలో అభివృద్ధి చెందటానికి మహిళలు యత్నించాలని చెప్పారు.

శ్రీమతి హజ్రాబేగం మాట్లాడుతూ, ఇతర భారత-పాక్ సంఘర్షణలో సరిహద్దు రాష్ట్రాల మహిళల కర్తవ్యం నెరవేర్చడంలో చూపిన తెగువ, పౌరుషం ప్రశంసించారు.

చరిత్రా దుర్దశకు గురయిన బాధితులను (మిగతా 8 వ పేజీలో)

బడుగు రాష్ట్రాలకు సాయంపట్ల పాతమాట!

హైదరాబాద్ సభలో ప్రధాని విచిత్రమైన తర్కం

హైదరాబాద్, డిసెంబరు 12

వెనుకబడిన రాష్ట్రాలపట్ల ప్రత్యేకశ్రద్ధ చూపాలనే నా అభిలాష. అయితే ఇతర రాష్ట్రాలవారు దానినే పక్షపాతంగా ఎంచుతారని నా భయం అని ప్రధాని శాస్త్రి విన్నవిక్కడ రామచంద్రాపురంలోని విద్యుత్పరికరాల ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం జరిపిన సందర్భంలో చెప్పారు.

ఉత్తర ప్రదేశ్ గూడా యింకమీ దుగా ఆంధ్రదేశంవలెనే చాలా వెనుకబడివుంది. రెండు రాష్ట్రాలూ విద్యుత్శక్తి కొరత వుంది. ఆంధ్రప్రదేశ్‌కు నేను యేదైనా చేయాలనుకుంటే, ఉత్తరప్రదేశ్‌కూ సహాయపడాల్సివస్తుంది. అని ఆయన అన్నారు.

(ముఖ్యమంత్రి ప్రసంగం మధ్యలో కల్పించుకొని 'అందుకు ఎవరూ అభ్యంతరపెట్టరులెండి' అన్నారు.)

రష్యా సహాయంతో చిన్న ట్రాక్టర్ల ఉత్పత్తికి పథకం

న్యూఢిల్లీ, డిసెంబరు 12

సోవియట్ సహకారంతో చిన్నరకం ట్రాక్టర్ల ఉత్పత్తికి ఒక పథకం వేయబడిందని, ఆమోదాన్ని కేంద్ర ప్రభుత్వానికి సమర్పించామని, కేంద్ర ప్రభుత్వం ఆమోదానికై వేచియున్నామని, హైదరాబాద్ ఇంజనీరింగ్ కంపెనీ జనరల్ మేనేజర్ తెల్పారు.

ఈ కంపెనీ నిర్వహిస్తున్న సోవియట్ ట్రాక్టర్ల శతాబ్దోత్సవం 15 వ వార్షికోత్సవ సందర్భంగా. కంపెనీ జనరల్‌మేనేజర్ శ్రీ ఎస్. యస్. శర్మ మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు.

ఈ సమావేశానికి హాజరైన కేంద్ర ఆహార వ్యవసాయమంత్రిత్వశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ యం. యస్. రాధవా మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులకు చిన్నరకం ట్రాక్టర్లు అనుగుణమైనవని అన్నారు.

వియత్నాం అనుకూల ప్రదర్శనల నిషేధానికి బిల్లు

అమెరికా శాసన సభ్యుని ప్రకటన

టెక్సాస్, డిసెంబరు 11

వియత్నాంలో అమెరికా అనుసరిస్తున్న విధానంపట్ల ప్రదర్శనలు జరపడం "రాజద్రోహం"గా భావించి అప్రజాస్వామికమైన నిషేధం విధించవలసినదిగా ఒకసభ్యుడు ప్రతిపాదించనున్నారని డెమోక్రటిక్ ప్రతినిధి కాలిన్, టీన్ టెక్సాస్ ప్రకటించాడు.

ఈయన వియత్నాంనుండి తిరిగివచ్చిన తదనంతర పరిణామాలతో మాట్లాడుతూ యీ ప్రదర్శనలు "శత్రువుకి" నైతిక బలాన్ని చేకూర్చుతూ అమెరికా నైతిక బలాన్ని తగ్గించుతున్నాయని అన్నారు.

వియత్నాంలో తరిగిపోయిన వారి సంతానమూ కలిగిన కైలాండ్ ఎయిర్ ఫోర్స్‌కాదు నిర్వాసితులు మన్నుకు అనర్హత్వాన్ని పరిచయం చేసినందువల్ల వారి తాత్కాలికంగా బహిష్కరించిన సంఘటన జరిగిన తర్వాత ఈయన ఈ ప్రకటన చేశారు.

ప్రదర్శనకారులు ఈ మధ్యన విద్యార్థులు బాడ్జీలు ధరించి రక్షణ వేయవలసినదిగా కోరినా వీరు లెక్కచేయలేదు.

భారత్ పట్ల చైనా కక్ష

ఆఫ్రో ఆసియా సంస్థలో వారికి మరో పరాజయం

కైరో, డిసెంబరు 12

కాన్పూర్‌లో జరుగబోవు భారత ఆఫ్రో ఆసియా సంప్రదాన మహోత్సవం, ఆఫ్రో ఆసియా సంప్రదాన సంస్థ శాశ్వత కార్యదర్శి వర్గం ఒక సందేశం పంపకుండా చేసేటందుకు చైనా నేడొక ఎత్తుగడ చేసింది.

సమావేశంలో యీ ప్రతిపాదన రాగానే చైనా ప్రతినిధులున్న కార్యదర్శివర్గ సభ్యుడు భారతదేశంమీద దుమారం లేపాడు. భారతదేశం చైనాను విమర్శించే వ్యవస్థలేనని, సామ్రాజ్యవాదులను అనుసరించేవని ఆయన తిట్టిపోశాడు.

చైనాను కట్టడిచేయడం ప్రయత్నంలో ఉన్నత్రకులు సమర్థనం వారికి దొరకనందువల్ల భారత ప్రతినిధి శ్రీ సి. యస్. మాచియా ప్రతిపాదనను చేశారు.

ప్రతిపాదనను చదువుతూ నెగ్గింది. చైనా ప్రతినిధిబృందం వేర్పాటుగా నెగ్గింది.

"పురణ తప్పదని రస్క్ మాకు గుర్తు చేయాల్సిన అవసరం యేమీలేదు. అమెరికన్ సామ్రాజ్యవాద దురాక్రమణవాదుల మీద గురిచి చైనా ప్రజలు సర్వదా అప్రమత్తులుగానేవున్నారు. అమెరికన్ దురాక్రమణదారులు యుద్ధం తెచ్చివేకితే, దానిని ఎదుర్కొనడానికి వారు సంసిద్ధులే."

రస్క్-గత గురువారంనాడు వాషింగ్టన్‌లో మాట్లాడుతూ, వియత్నాం విషయంలో చైనా సంప్రదింపు సంభవమని, అమెరికా వియత్నాం పట్ల తన దౌర్జన్యాలను మానుకుంటే చేయగలదనీ చెప్పాడు.

పీపుల్స్‌డైలీ ఈ సమాధానం యిచ్చింది.

"పురణ తప్పదని రస్క్ మాకు గుర్తు చేయాల్సిన అవసరం యేమీలేదు. అమెరికన్ సామ్రాజ్యవాద దురాక్రమణవాదుల మీద గురిచి చైనా ప్రజలు సర్వదా అప్రమత్తులుగానేవున్నారు. అమెరికన్ దురాక్రమణదారులు యుద్ధం తెచ్చివేకితే, దానిని ఎదుర్కొనడానికి వారు సంసిద్ధులే."

రస్క్-గత గురువారంనాడు వాషింగ్టన్‌లో మాట్లాడుతూ, వియత్నాం విషయంలో చైనా సంప్రదింపు సంభవమని, అమెరికా వియత్నాం పట్ల తన దౌర్జన్యాలను మానుకుంటే చేయగలదనీ చెప్పాడు.

అమెరికాకు చైనా హెచ్చరిక

పెకింగ్, డిసెంబరు 11

అమెరికా గనుక యుద్ధమే తెచ్చి పెడితే అందుకు చైనా పూర్తి సంసిద్ధంగానే వుందని. పీపుల్స్‌డైలీ నేడు రాసింది.

గత గురువారంనాడు అమెరికా విదేశాంగ మంత్రి రస్క్ చేసిన కొన్ని వ్యాఖ్యలకు సమాధానంగా యీ వ్యాఖ్యలు చేసింది.

విశాలాంధ్ర

రాష్ట్ర మహిళా సదస్సు

జాతీయ స్వాతంత్ర్యోద్యమంలో మహిళలు ఎంత చైతన్యయుతమైన పాత్రను నిర్వహించారో, జాతీయ పునర్నిర్మాణ నోద్యమంలో అంతకు ద్విగుణీకృతమైన పాత్రను వారు నిర్వహించవలసి ఉంది.

రాజా రామమోహన్‌రాయ్, కందుకూరి వీరేశలింగంవంటి మహనీయులు పర్యాయుగం నాటి సామాజిక దాసత్వం నుండి స్త్రీలను విముక్తి చేయడానికి మహత్తర సాంఘిక సంస్కరణోద్యమాలను నడిపారు భారత మహిళలు జాతీయ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొనడానికి తగు పూర్వరంగాన్ని వీరు సమకూర్చారు. గాంధీజీ పిలుపులో, స్త్రీలు ఇంటి గడప దాటడమూ, దన్న ఛాందస కట్టుబాట్లు పటాపంచలైనాయి. సహాయ నిరాకరణ, విదేశీ వస్త్ర బహిష్కార నోద్యమాల్లో స్త్రీలు అసంఖ్యాకంగా పాల్గొని రాజకీయ చైతన్యం పొందారు.

దేశం స్వాతంత్ర్యం సంపాదించిన అనంతరం, అంతవరకు తమ అభివృద్ధికి గుది బండలుగా ఉన్న అనేక సాంఘిక, ఆర్థిక అసమతలను అసమానత్వాలను తొలగింపజేసుకోడానికి హిందూ న్యాయశాస్త్ర క్రోడీకరణ చట్టాలను వారు సాధించుకున్నారు. అంతకు ముందు లేని విద్యా సౌకర్యాలు, ఉద్యోగావకాశాలు పెంచి అంతవరకు వినియోగించుకొని అన్ని రంగాలలోను పురుషులతో సమానంగా అభివృద్ధి పొందగలమని నిరూపించుకుంటున్నారు.

కాని స్వతంత్ర భారతావనిలో, స్త్రీల పురోగమనాభిలాషకు, వారిలో ప్రదీప్తమైన చైతన్యానికి అనుపుగా సాంఘిక, ఆర్థిక పరిణామాలు రాలేదు. ఈ నాటికీ స్త్రీల పురోభివృద్ధిని ఆటంక పరుచున్న అనేక పరిస్థితులు వారిని వెనుకడుగూనే వున్నాయి. అనేక అనర్హతలు, అసమానత్వాలు కొనసాగుతూనే ఉన్నాయి

భారత రాజ్యాంగచట్టం స్త్రీ పురుష వివక్ష లేకుండా అందరికీ విద్య, ఉద్యోగ, తదితర విషయాలలో సమానావకాశాలు కల్పించాలని నిర్దేశించినప్పటికీ అమలులో ఇది అమలు జరగడంలేదు. స్త్రీ పురుషుల విద్యాభివృద్ధి నిష్పత్తిలో అంతరం ఇంకా అడ్డేవిధంగా కొనసాగుతోంది. నూటికి 34 మంది పురుషులు విద్య నభ్యసిస్తూంటే నూటికి 13 మంది కూడా స్త్రీలు విద్యనభ్యసించలేక పోతున్నారు అందుకు ప్రత్యేక అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమౌతుందని మహిళల విద్యాభివృద్ధి గురించి ప్రభుత్వం నియమించిన పరిశీలన సంఘాలే వెలిపుచ్చేస్తున్నాయి.

ఉద్యోగాలలో, వృత్తులలో ఉన్న స్త్రీలకు, వారిమాతృత్వ బాధ్యతలకనుగుణంగా తగు ప్రసూతి శిశు సంరక్షణావకాశాలు కల్పించక పోవడం వలన, ఆచరణలో వారు తమ ఉద్యోగాలకు, వృత్తులకు స్వస్తి చెప్పవలసి రావడమో, అనేక యిబ్బందులకు గురి అవుతూ తమ విధులను కొనసాగించ వలసి రావడమో జరుగుతూంది.

ఇక పట్టణాలలో, గ్రామీణ ప్రాంతాలలో అటు పారిశ్రామికరంగాలలోను, ఇటు పొలాల్లోను పనిచేస్తున్న అసంఖ్యాక శ్రామిక మహిళలకు ప్రసూతి శిశు సంరక్షణావకాశాలు కేవలం మృగ్యమనే చెప్పాలి. వారు, వారి బిడ్డలు కనీస మానవ అవసరాలకుకూడా నోచుకోకుండానే దేశ ఆర్థిక వ్యవసరో తమ వంతు బాధ్యతను నెరవేర్చుతున్నారు

స్త్రీలు వివాహంచేసుకుంటే అదొక అనర్హతగా ఎంచి కొన్నిపరిశ్రమలలో, వృత్తులలో ఆంక్షలు విధించే పరిస్థితులు ఉన్నాయంటే అదెంత దారుణమైన అన్యాయమో చేరే చెప్పనవసరంలేదు.

చేస్తూ మంటే పనులు లేక, విద్యా, వృత్తి శిక్షణావకాశాలు లేక పట్టణాలలో, పల్లెల్లో అసంఖ్యాక మధ్య తరగతి గృహిణులు. ఆర్థిక పరాధీనతతోస్వల్పపనుందాదాయాలతో అలమటిస్తున్నారు. సమాజంలో నగభాగంగా ఉండదేశీసు సంపద ఉత్పత్తిలో భాగస్వాములుగా పాలు పంచుకోవలసిన మహిళలు ఈ రంగా జారీయ పునర్నిర్మాణ కృషికి దూరంగా ఉంచబడుతున్నారు.

సాంఘికంగా ఈనాటికీ స్త్రీలను అవమానం పొందేస్తున్న, వారి పురోభివృద్ధికి అడ్డుతాళ్ళుగా ఉన్న వరకట్నాల వంటి ఆనాటి దురాచారాలు అడుగడుగున లేకుండా పాగిపోయినవే ఎన్నాయి. ఆడపిల్ల పుడితే "మైనస్", మగ పిల్లవాడు పుడితే "ప్లస్" అనే నిస్సు చేయడాన్ని పరిశీలిస్తే నేడు అవిచ్ఛిన్నంగా చలామణీ అవుతున్నదంటే ఆధునిక సమాజమని చెప్పుకోవడానికి మన సమాజం తలవంచుకో వలసి ఉంది. పురుషులతోబాటు స్త్రీలకు సమానావకాశత్వ హక్కు, సమాన విద్య, ఉద్యోగావకాశాలు, ఒక్క మాటలో చెప్పాలంటే సమాన ఆర్థిక ప్రతిపత్తి లభించనంత వరకు, వరకట్న నిషేధ చట్టాలవంటి సాంఘిక చట్టాలు కాగితం మీద ఉండిపోవడమే కాని ఆచరణలో అమలుజరుగవనీ, స్త్రీ పురుషుల మధ్య వివక్షత ఉండకూడదని నిర్దేశించే భారత రాజ్యాంగ చట్ట ఆదేశాలు ఆచరణ సాధ్యం కావని స్పష్టమవుతూంది.

అందుచే జాతీయ స్వాతంత్ర్యోద్యమంలో ఆనాడు స్త్రీలు తమవంతు పాత్రను నిర్వహించినట్లే, ఈనాడు జాతీయపునర్నిర్మాణోద్యమంలో స్త్రీలు తమ కర్తవ్యం నిర్వహించాలంటే అందుకు ఈనాటికీ వారికి ఆటంకంగా ఉన్న సాంఘిక, ఆర్థిక అవరోధాలను తొలగించాలి.

సంఘటితమైన ఉద్యమం ద్వారానే ఈ అవరోధాలను మహిళలు అధిగమించగలరు, ఇవి వాటంతటవి తొలగవు. పాలకవర్గమూ తనంత తానై తొలగించదు తమహక్కులచట్టాలైనా ఇంతవరకు ఏ ఎదంగా ఆందోళన జరిపారో, ఈ హక్కులచట్టాలను సమగ్రమైన వాటిగా రూపొందించుకోవడానికి, అమలు జరిపించుకోవడానికి మహిళలు తిరిగి అటువంటి ఉద్యమాన్ని నిర్మించుకోవలసిన అవసరం ఉంది.

అందుకు విద్యావంతులైన మహిళలపై గురుతర బాధ్యత ఉంది. వారు నేడు వ్యక్తిగత యిబ్బందులుగా భావించే సమస్యలన్నీ సామూహికమైనవే నని గ్రహించి అందుకు సామూహికంగానే కృషి చేయవలసి ఉంది.

ఈ నాటికి విద్యా, విజ్ఞానాల్లో వెనుకబడి ఉన్న తమ తోటి సోదరీమణులకు చేయూత యిచ్చి, వారిని ముందుకు తీసుకురావలసి ఉంది.

అదే విధంగా అన్ని రాజకీయ ప్రాయాలు కల్గిన మహిళలు స్త్రీల పురోభివృద్ధికి ఐక్యంగా కృషి చేయవలసిన అవసరం నేడు ఎంతో ఉంది.

హైదరాబాద్‌లో నిన్న, మొన్న జరిగిన రాష్ట్ర మహిళా సదస్సులో భారత మహిళా జాతీయ సమాఖ్య నాయకులు నేడు స్త్రీలను ఎదుర్కొంటున్న ఈసమస్యలన్నిటిని ప్రస్తావించి మహిళా సంఘాల నేటి కర్తవ్యం గురించి సముచితమైన సూచనలు చేయడం ముదావహం.

స్త్రీలు సాధించవలసిన ప్రత్యేక హక్కుల కోసం, సమాజంలో స్త్రీ పురుష అసమానత్వాన్ని శాశ్వతంగా రూపుమాపే నవసమాజ నిర్మాణం కోసం పటిష్టమైన ఐక్య ఉద్యమాన్ని నిర్మించడానికి ఈ సదస్సు నాంది ప్రస్తావన కాగలదని ఆశించుకున్నది.

విశ్వవిద్యాలయాల సవరణ బిల్లు

ముఖ్యమంత్రి, సెనేట్ ఎకడమిక్ కౌన్సిళ్లతో సంప్రతించాలి

వి. వి. రాఘవాచారి విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబరు 11

విశ్వవిద్యాలయ సవరణబిల్లుల విషయాన్ని రాజకీయ సమస్యగా చేయడానికి బదులుగా, మూడు విశ్వవిద్యాలయాలకు సంబంధించిన అకడమిక్ కౌన్సిళ్ళతోనూ చెన్నైలో ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంగారికి నంద్రదించ వలసిందిగా ఆంధ్రప్రదేశ్ జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వి. వి. రాఘవాచారి నేడు విజ్ఞప్తి చేశారు.

శ్రీ రాఘవాచారి ఒక పత్రికా ప్రకటనలో ఈ సమస్యపై ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం గారికి కేంద్ర విద్యామంత్రి శ్రీ దాక్షాయణి, ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్, యు. వి. రావు అధ్యక్షులతోనూ సంప్రదించాలని అన్నారు.

విశ్వవిద్యాలయ సంస్థ ప్రతిపత్తికి భంగం కలిగించేవిధంగా, పుండుకు మందుగా, వారిపోర్కొలనుపాలు. ముఖ్యమంత్రి ప్రతిపాదించినట్లు చేయగులాడారని అనుకున్నానని ఆయన అన్నారు.

కాశీలో మతశక్తుల విజృంభణ

ఆందోళనకు విశ్వవిద్యాలయాధికారుల ప్రోత్సాహం

బెనారస్ హిందూవిశ్వవిద్యాలయంపేరును 'హిందూ మోహన్ మాలవీయా కాశీ విశ్వవిద్యాలయం' అని మార్చడానికి రాజ్యసభ చేసిన నిర్ణయంపై కాశీనగరంలో మతోన్మాదం చెలరేగింది.

దురదృష్టకరమైన విషయమేమంటే ఈ ఆందోళనలో విద్యార్థులు గ్రామీణులే పాల్గొన్నారు.

క్రమంగా ఈ మతావేశం ఉత్తర ప్రదేశ్ అంతటా పాకుతున్నది. రాజ్యసభలో ఒక్క జనసంఘ్‌తప్ప ఇతర అన్ని పార్టీలు విశ్వవిద్యాలయం పేరు మార్పును బలపరచాయి. ఐతే, మతశక్తులు విశ్వవిద్యాలయంలో ప్రారంభించిన దాడి పరిణామంగా, విశ్వవిద్యాలయం పేరును మార్చులను సమర్థిస్తూ ప్రదర్శించిన కొంతమంది పురాలోచనలో పడ్డారు.

రాజ్యసభ బెనారస్ విశ్వవిద్యాలయం బిల్లును ఆమోదించినప్పటినుండి విశ్వవిద్యాలయ విద్యార్థులు సమ్మె ప్రారంభించడం, ప్రదర్శనలు జరపడం, బిల్లు ప్రతులను బహిరంగంగా దహనం చేయడం, నల్ల బావుటాలు చేపట్టడం, నగరంలో రాకపోకలు బంద్ చేయడం, విశ్వవిద్యాలయం అవరణలో ఎవరూ ప్రవేశించకుండా అడ్డు చేయడం మొదలగు పనులకు నాయకత్వం వహించారు. ప్రొక్టార్ ఆఫీసుకుకూడా అగ్నిమయమవుతున్నది.

మత పార్టీల సంస్థలు ముఖ్యంగా జనసంఘ్ పోత్సాహంతో కాశీనగరంలో మూడు సార్లు హర్తాళ్ జరిగింది.

మతశక్తులు చేసిన ఈ దాడికి లొంగి, విద్యాసమం ప్రారంభ మౌతుంది జాగ్రత్త అని హెచ్చరిక ఈ సంఘటనల్లో జేసుకుడింది. కొత్తగా ఏర్పడిన ఆఫీసర్ విశ్వవిద్యాలయ కార్యదర్శి కమిటీ. ఆ విశ్వవిద్యాలయ చేసు నుండి 'యస్తో' అనేపదాన్ని తొలగించడంలోని దిగానిపాత్రుడూ చేసింది, బహుశా అక్కడ ముస్లిం మతశక్తులు తాము ప్రారంభించే ఆందోళనోద్యమానికి హిందూ మతశక్తుల నుండి సహాయం వస్తుందని ఆశిస్తూ వుండవచ్చు.

విషాదకరమైన విషయం ఏమిటంటే, అన్ని అభ్యుదయ విద్యార్థి ఉద్యమాలకు మొదలన్న ఎందే, బెనారస్ విద్యార్థులు, అభ్యుదయ, లౌకిక, ప్రజాస్వామిక సమాజ స్థాపనకు అవరోధంగా ఉన్న మతశక్తుల ప్రభావానికి లోనై వ్యవహరించడం.

మీద ప్రాంతాలలోని ప్రజలను, విద్యార్థులను గందరగోళంలో పెడ్డేందుకు మతశక్తులు తప్పుడు పద్ధతులను అవలంబిస్తున్నాయి ఈ మతశక్తుల ఆందోళనా కార్యక్రమాన్ని ఎ.ఐ.యస్.ఎఫ్ కు సంబంధించిన బెనారస్ విద్యార్థి ఫెడరేషన్ బలపరచడన్నట్లు ఒక కరపత్రం కల్పించి ఒక అసత్య ప్రకటన చేశారు. విద్యార్థి ఫెడరేషన్ విశ్వవిద్యాలయ ఈ మత దురాహంకార ఉద్యమం ఎటువంటి సాంఘికాధిపత్యం కల్గిలేదని ఎ.ఐ.యస్.యఫ్, తమ పేరున వ్యక్తం చేయదలచాను.

ఆందోళనలో పాల్గొన్న ఆందోళనోద్యమానికి ఎ.ఐ.యస్.యఫ్, వ్యతిరేకం. అయితే ఈ ఉద్యమం విశ్వవిద్యాలయం పేరుమార్చి 'హిందూ' అనే పదంతో అలంకరించుటకు వ్యతిరేకంగానే కాక, సూడెంట్స్ యూనియన్‌ను పునరుద్ధరించాలని ఉద్యమించి విద్యార్థుల హక్కులకోసమే జరిగే ఏ.ఐ.యస్.యఫ్. ఉద్యమానికి తన పూర్తి సహకారాన్ని ఇస్తుంది.

బెనారస్‌లో అభ్యుదయ, ప్రజాస్వామిక ఉద్యమాల బలహీనతకు కారణంగా జనసంఘ్ నాయకత్వాన అభ్యుదయ నిరోధక శక్తులు తమ బలాన్ని పుంజుకొన్నాయి. మతశక్తుల విద్యాధికారముందు అభ్యుదయ, ప్రజాస్వామిక శక్తులు నిస్సహాయతను వ్యక్తం చేస్తున్నాయి.

అయితే అక్కడక్కడా ఆశాకిరణాలు కనపడుతున్నాయి. జనసంఘ్ ఇచ్చిన హర్తాళ్ పిలుపును కార్మికులు అందుకోలేదు. ఆరోజున కార్మికులు మామూలుగానే పనికి వచ్చేశారు. మతశక్తుల ఆందోళనోద్యమాన్ని వ్యతిరేకిస్తూ ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ నిరంజన్‌జీ ఒక ప్రకటన చేశారు.

మతశక్తులు రెచ్చగొడే కార్యక్రమానికి లోబడవద్దని స్వాతంత్ర్యపోరాటంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో దేశభక్తులు నెరపిన ఉత్తమలౌకిక సాంప్రదాయాలను కాపాడ వద్దని కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గం బెనారస్ విద్యార్థులకు విజ్ఞప్తి చేసింది.

రాజ్యసభలో బిల్లు ఆమోదం పొందిన విధంగానే లోక్‌సభకూడా ఆ బిల్లును ఆమోదించేందుకు పార్టీ విప్రమాణమవుతుంది. దేశంలోని ప్రజాస్వామిక, లౌకిక శక్తులన్నీ ఏకమై పటిష్టమైన ఉద్యమాన్ని నిర్మించవలసివుంది. బిల్లును ఉపసంహరించుకోనిదిలేదని శ్వరలో బిల్లును ఆమోదించ జేసేందుకు లోక్‌సభ ముందు పెట్టగలమని మనుత్వం వ్యక్తం చేయవలసి వుంది. అలా చేయకపోతే మతశక్తులు కాంగ్రెసు పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ కీలక స్థానాలను, ఆక్రమించుకొని బలీయమైన ప్రజాస్వామ్య కలిగివున్నారని ప్రజానీకం భావించడానికి వీలుంటుంది.

(న్యూఏజ్, నవంబరు 27)

శ్రీ హిరేన్ దాస్ గుప్త

(అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి)

ప్రభుత్వం బిల్లుపై చర్చ విరమణకంగానాయినా చేసింది.

అయినా ఇది మత శక్తులకు సంతృప్తి కలిగించలేదు. నవంబరు 30 వ తేదీ లోగా బిల్లును పూర్తిగా ఉపసంహరించకపోతే ఇతర కన్న తీవ్రమైన ఆందోళన కొనసాగుతుందనే హెచ్చరికతో కూడా బెదరించారు.

ఈ ఆందోళన వెనుకవున్నకోర్కెలకేమి? విశ్వవిద్యాలయం పేరుమార్పు "హిందూ" అనే పదాన్ని తొలగించడానేదే ఈ కోర్కె. ఇందుకు వారు చెప్పుతున్న కారణాలు బహు విచిత్రంగా వున్నాయి.

ఈ ఆందోళనను బలపరుస్తున్న ఒక పెద్దమనిషి ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ "హిందూ" అనే పదానికి ఎన్నో అర్థాలు దన్నాడు భారత దేశంలో నివసించే ప్రతి పౌరుడూ హిందూవేనని ఈయన వాదం.

ఈ సంస్థల్లో ఒక్క ముస్లిం విద్యార్థి లేడు తానావారంతో అంగీకరించ జాలనన్నాడు తాను ఈ ఆందోళను బలపరుస్తున్నప్పటికీ తను హిందూవును కానన్నాడు

ముస్లిములు ఈ ఆందోళనలో ఎలా పాల్గొనే పరిస్థితి ఏర్పడింది? తరువాత వివరిస్తాను.

ఈ పేకుడవాదన ఏ తరానుదో చెప్పుకున్నదికాదు. స్వామి పూర్ణానంద్ వంటి వారు కూడ ఇదే రోజుల్లో వాదిస్తున్నారు.

తమ ఉద్యమం మతానికి అతీతమైనదని బహిరంగ సభలలో ప్రకటనా చెప్పుకున్నప్పటికీ ఇది పూర్తిగా మత ప్రాతిపదికన జరుగుతున్న ఆందోళన అనేవిషయం స్పష్టం ఇదే బహిరంగ సభలలో విద్యాశాఖ శ్రీ దాగా మాట్లాడుతూ పాకిస్తాన్ ఏర్పడ మాదిరిగా మరొక భారతదేశపు విభజన కోరుతూ ఆందోళనలు జరుపుతామని అంటే ఆశ్చర్యపడనక్కరలేదు.

తమ ఉద్యమం మతానికి అతీతమైనదని బహిరంగ సభలలో ప్రకటనా చెప్పుకున్నప్పటికీ ఇది పూర్తిగా మత ప్రాతిపదికన జరుగుతున్న ఆందోళన అనేవిషయం స్పష్టం ఇదే బహిరంగ సభలలో విద్యాశాఖ శ్రీ దాగా మాట్లాడుతూ పాకిస్తాన్ ఏర్పడ మాదిరిగా భారతదేశపు విభజన కోరుతూ ఆందోళనలు జరుపుతామని అంటే ఆశ్చర్యపడనక్కరలేదు.

క్రమంగా ఈ మతావేశం ఉత్తర ప్రదేశ్ అంతటా పాకుతున్నది.

రాజ్యసభలో ఒక్క జనసంఘ్‌తప్ప ఇతర అన్ని పార్టీలు విశ్వవిద్యాలయం పేరు మార్పును బలపరచాయి. ఐతే, మతశక్తులు విశ్వవిద్యాలయంలో ప్రారంభించిన దాడి పరిణామంగా, విశ్వవిద్యాలయం పేరును మార్చులను సమర్థిస్తూ ప్రదర్శించిన కొంతమంది పురాలోచనలో పడ్డారు.

రాజ్యసభ బెనారస్ విశ్వవిద్యాలయం బిల్లును ఆమోదించినప్పటినుండి విశ్వవిద్యాలయ విద్యార్థులు సమ్మె ప్రారంభించడం, ప్రదర్శనలు జరపడం, బిల్లు ప్రతులను బహిరంగంగా దహనం చేయడం, నల్ల బావుటాలు చేపట్టడం, నగరంలో రాకపోకలు బంద్ చేయడం, విశ్వవిద్యాలయం అవరణలో ఎవరూ ప్రవేశించకుండా అడ్డు చేయడం మొదలగు పనులకు నాయకత్వం వహించారు. ప్రొక్టార్ ఆఫీసుకుకూడా అగ్నిమయమవుతున్నది.

మత పార్టీల సంస్థలు ముఖ్యంగా జనసంఘ్ పోత్సాహంతో కాశీనగరంలో మూడు సార్లు హర్తాళ్ జరిగింది.

మతశక్తులు చేసిన ఈ దాడికి లొంగి, విద్యాసమం ప్రారంభ మౌతుంది జాగ్రత్త అని హెచ్చరిక ఈ సంఘటనల్లో జేసుకుడింది. కొత్తగా ఏర్పడిన ఆఫీసర్ విశ్వవిద్యాలయ కార్యదర్శి కమిటీ. ఆ విశ్వవిద్యాలయ చేసు నుండి 'యస్తో' అనేపదాన్ని తొలగించడంలోని దిగానిపాత్రుడూ చేసింది, బహుశా అక్కడ ముస్లిం మతశక్తులు తాము ప్రారంభించే ఆందోళనోద్యమానికి హిందూ మతశక్తుల నుండి సహాయం వస్తుందని ఆశిస్తూ వుండవచ్చు.

విషాదకరమైన విషయం ఏమిటంటే, అన్ని అభ్యుదయ విద్యార్థి ఉద్యమాలకు మొదలన్న ఎందే, బెనారస్ విద్యార్థులు, అభ్యుదయ, లౌకిక, ప్రజాస్వామిక సమాజ స్థాపనకు అవరోధంగా ఉన్న మతశక్తుల ప్రభావానికి లోనై వ్యవహరించడం.

మీద ప్రాంతాలలోని ప్రజలను, విద్యార్థులను గందరగోళంలో పెడ్డేందుకు మతశక్తులు తప్పుడు పద్ధతులను అవలంబిస్తున్నాయి ఈ మతశక్తుల ఆందోళనా కార్యక్రమాన్ని ఎ.ఐ.యస్.ఎఫ్ కు సంబంధించిన బెనారస్ విద్యార్థి ఫెడరేషన్ బలపరచడన్నట్లు ఒక కరపత్రం కల్పించి ఒక అసత్య ప్రకటన చేశారు. విద్యార్థి ఫెడరేషన్ విశ్వవిద్యాలయ ఈ మత దురాహంకార ఉద్యమం ఎటువంటి సాంఘికాధిపత్యం కల్గిలేదని ఎ.ఐ.యస్.యఫ్, తమ పేరున వ్యక్తం చేయదలచాను.

ఆందోళనలో పాల్గొన్న ఆందోళనోద్యమానికి ఎ.ఐ.యస్.యఫ్, వ్యతిరేకం. అయితే ఈ ఉద్యమం విశ్వవిద్యాలయం పేరుమార్చి 'హిందూ' అనే పదంతో అలంకరించుటకు వ్యతిరేకంగానే కాక, సూడెంట్స్ యూనియన్‌ను పునరుద్ధరించాలని బలవంతపు విద్యార్థుల హక్కులకోసమే జరిగే ఏ.ఐ.యస్.యఫ్. ఉద్యమానికి తన పూర్తి సహకారాన్ని ఇస్తుంది.

బెనారస్‌లో అభ్యుదయ, ప్రజాస్వామిక ఉద్యమాల బలహీనతకు కారణంగా జనసంఘ్ నాయకత్వాన అభ్యుదయ నిరోధక శక్తులు తమ బలాన్ని పుంజుకొన్నాయి. మతశక్తుల విద్యాధికారముందు అభ్యుదయ, ప్రజాస్వామిక శక్తులు నిస్సహాయతను వ్యక్తం చేస్తున్నాయి.

అయితే అక్కడక్కడా ఆశాకిరణాలు కనపడుతున్నాయి. జనసంఘ్ ఇచ్చిన హర్తాళ్ పిలుపును కార్మికులు అందుకోలేదు. ఆరోజున కార్మికులు మామూలుగానే పనికి వచ్చేశారు. మతశక్తుల ఆందోళనోద్యమాన్ని వ్యతిరేకిస్తూ ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ నిరంజన్‌జీ ఒక ప్రకటన చేశారు.

మతశక్తులు రెచ్చగొడే కార్యక్రమానికి లోబడవద్దని స్వాతంత్ర్యపోరాటంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో దేశభక్తులు నెరపిన ఉత్తమలౌకిక సాంప్రదాయాలను కాపాడ వద్దని కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గం బెనారస్ విద్యార్థులకు విజ్ఞప్తి చేసింది.

రాజ్యసభలో బిల్లు ఆమోదం పొందిన విధంగానే లోక్‌సభకూడా ఆ బిల్లును ఆమోదించేందుకు పార్టీ విప్రమాణమవుతుంది. దేశంలోని ప్రజాస్వామిక, లౌకిక శక్తులన్నీ ఏకమై పటిష్టమైన ఉద్యమాన్ని నిర్మించవలసివుంది. బిల్లును ఉపసంహరించుకోనిదిలేదని శ్వరలో బిల్లును ఆమోదించ జేసేందుకు లోక్‌సభ ముందు పెట్టగలమని మనుత్వం వ్యక్తం చేయవలసి వుంది. అలా చేయకపోతే మతశక్తులు కాంగ్రెసు పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ కీలక స్థానాలను, ఆక్రమించుకొని బలీయమైన ప్రజాస్వామ్య కలిగివున్నారని ప్రజానీకం భావించడానికి వీలుంటుంది.

(న్యూఏజ్, నవంబరు 27)

బద్వేలితాలూకా నుండి వలసలు

పనిలేక పంటలూలేక కూలినాలి ప్రజల ఉపవాసాలు

పోరుమామిళ్ళ, డిసెంబరు 10

కడపజిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ అబ్బుర్ ఖాదర్ ఇలా ప్రకటిస్తున్నారు.

కడపజిల్లా బద్వేలు తాలూకాలో భయంకరమైన కరువు ఏర్పడింది. తాలూకా మొత్తం మీద మెట్టపంటలైన జొన్న, నల్ల, కంది, వేరుశనగ, ఫెసర, బరిగి, ఆముదె, కొర్ర, ధనియాలు వుండు పాత్రనవి. బద్వేలు, పోరుమామిళ్ళ, కాపెరువు, ఎల్. ఎస్. పి. లక్రింద మాత్రం వరి అర్థపంటనండింది. చిన్న చిన్న చెరువుల క్రింద వరి పూర్తిగా దొంగుపోయింది. ఏ కొద్దిమంది రైతులు ఇండ్లలోనో తన్నుకొద్ది రైతు యిద్దరోని దాన్యం ఏనాడో అయిపోయింది. ఇక వ్యవసాయ కూలీలు నిరుపేద ప్రజల సంగతి దుర్భరంగా తయారైంది. ఆకలి బాధకు తాళలేక, ప్రజలు దారివెంట నిరుపేద ప్రజలు పరుగు పోవుచున్నారు. వదనూను గ్రామం నుండి వంద కుటుంబాలు వలసపోయాయి ప్రతి గ్రామంలోను యిప్పటికే కొద్ది మంది వస్తు లుంబున్నారు. 1951 నాటి కరువుకు మించిన కరువుగా యిప్పుడు కనుపిస్తుంది. ఇక్కడి పరిస్థితి ఈ విధంగా వుంటే, కడప జిల్లాలో - కమలాపురం, పులివెందుల రాయచోటి తాలూకాల్లో మాత్రం కరువు పుష్కలంగా బద్వేలు తాలూకాలో సమృద్ధిగా పైర్లు వండి కరువులేకుండా ప్రజలు ఆనందిస్తున్నారు. కరువు తీవ్రతకు సమాధానపడ్డ దాడిచేసే గందరగోళం చేసేందుకుగాను పూర్తి స్వేచ్ఛ విద్యార్థులకివ్వడం జరిగింది.

హఠాత్తుగా విద్యార్థులపట్ల విశ్వవిద్యాలయాధికారులు ఇంత కఠినంగా ప్రవర్తించడానికి కారణమేమిటో అర్థంకావడంలేదు. విశ్వవిద్యాలయ అవరణలో సభలు జరుపుకునేందుకు, ఊరేగింపులు తీసేందుకు విద్యార్థులకు హక్కు ఉండాలని మనం కోరుకుంటాం. అయితే ప్రస్తుతం విశ్వవిద్యాలయాధికారులు విద్యార్థుల కిస్తున్న స్వేచ్ఛను, వేరొక సందర్భంలో న్యాయమైన తమ హక్కులకోసం పోరాడుతుండే విద్యార్థులకిస్తారా?

యూనివర్సిటీ అధికారుల వరోక్షం. వరకారాలలో జనసంఘ్ నాయకులు విద్యార్థుల మనసులను మత విద్వేషంతో ఎలా విషపూరితం చేస్తున్నారో ఈ సంఘటనను పరిశీలిస్తే తెలియవస్తుంది: శ్రీ మురళీ మనోహర్ జోషీ ప్రస్తుతం రాజ్యసభ సభ్యుడు. గతంలో తరువాత ఈ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా కూడా పనిచేశారు. రాజ్యసభ ఈ బిల్లును ఆమోదించిన అనంతరం ఆయన బెనారస్‌కుగా, కొంతమంది విద్యార్థులు వెళ్ళి ఆయనను విద్యార్థుల సమావేశానికి హాజరై రాజ్యసభ పరిస్థితిని వివరించవలసిందిగా కోరారు. సమావేశం జరుగుతుండగా హఠాత్తుగా రైళ్లు ఆర్పివేయబడ్డాయి. చెప్పులు దండను ఆయన మెడలో వేశారు.

హిందూ మతపరమాహంకారులు ప్రారంభించిన ఆందోళనోద్యమంలోనూ ఎంతో వ్యత్యాసం ఉంది. ముస్లింమత శక్తులు ఈ ఆందోళనోద్యమాన్ని ఇబ్బందిపరచటం. బెనారస్ విశ్వవిద్యాలయం పేరునుండి 'హిందూ' అనే పదాన్ని తొలగించడమనికేవ్యతిరేకంగా బెనారస్ విద్యార్థుల ఆందోళనోద్యమాన్ని బలపరుస్తూ అరిఫిర్ విశ్వవిద్యాలయంలోని ముస్లిం విద్యార్థులు కొందరు ఒక పెద్ద గ్రామాన్ని ఎంచారు. లౌకిక విధానానికి వ్యతిరేకంగా శత్రువులు అని కనిన రెండు మతశక్తులు కలసికట్టుగా ఆర్భాటం లేపుతుంది.

అలీగఢ్ విశ్వవిద్యాలయం పేరునుండి 'ముస్లిం' అనే పదాన్ని తొలగిస్తే అలీగఢ్ విద్యార్థులు ప్రారంభ మౌతుంది జాగ్రత్త అని హెచ్చరిక ఈ సంఘటనల్లో జేసుకుడింది.

రొడీషియాపై చర్యలకు కామన్వెల్తు నాయకుల సమావేశం

నైజీరియా ప్రతిపాదన

లాగోస్, డిసెంబరు 11

రొడీషియాలో స్వేచ్ఛ తిరుగుబాటును అంతమొందించకపోతే దర్యాప్తు జరిపే నిమిత్తం కామన్వెల్త్ దేశాల అధినేతల సమావేశం జరగాలని నైజీరియా ప్రతిపాదించింది. ఈ రాత్రి అధికారులు ప్రకటించారు.

బ్రిటన్ ప్రధాన మంత్రి హెరాల్డ్ విల్సన్‌తో సంప్రదించడానికి రోమన్ కాథలిక్ నైజీరియా ప్రధాని అల్హాజీ అబూబకర్ టాఫావా బలేవా లండన్ బయలుదేరనున్నారని ఈ ప్రకటనలో తెలియచేయబడింది.

కామన్వెల్తు దేశాలను ఆహ్వానాలు పంపడానికి, ఆదేశాలు అంగీకారంతో జనవరి ప్రారంభంలో లాగోస్‌లో సమావేశం జరగవచ్చునని ఈ ప్రకటన తెలియజేసింది.

కాశ్మీరుపై యుద్ధ విరమణ రేఖ సమస్యే లేదు

జెనెషెడ్‌పూర్‌లో శ్రీ సాదిక్ ప్రసంగం

జెనెషెడ్‌పూర్, డిసెంబరు 11

కాశ్మీరులో యుద్ధవిరమణ రేఖ అంటూ ఏదీ ఉండదని, భారత, పాకిస్తాన్ దేశాల మధ్య అంతర్జాతీయ సరిహద్దును మాత్రమే గుర్తించగలమని కాశ్మీరు ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్ నొక్కి వక్కాణించారు.

ఇక్కడవున్న అజాద్ స్టేడియంలో అఖిల భారత ముస్లిం సంస్థానాధీశ విద్యార్థినీ విద్యార్థుల మండల సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ జి. ఎం. సాదిక్ యుద్ధ విరమణ ఆదేశపు మనం అక్రమించుకున్న భూభాగం మనదేనని, దానిని యే పరిస్థితుల్లోనూ మనుకునేసమస్యలేదని అన్నారు. పాకిస్తాన్ నుండి ఎవరెవరి దాడులు జరిగిందో మనం మాత్రం ఆ భూభాగాలను వదలకోనే సమస్యలేదని ఆయన అన్నాడు.

ఈ సమావేశం బీహార్ ముఖ్యమంత్రి శ్రీ బి. పి. దారిహా అధ్యక్షత వహించాడు.

తాష్కెంటు సభ పట్ల హర్షం

ప్రధానమంత్రికి, ఆయూబ్‌ఖాన్ మధ్య తాష్కెంటు సభలో జరగనున్న చర్చలకు తన హర్షాన్ని తెలియజేస్తూ శ్రీ సాదిక్ పంపాలనులు జరుగడానికి భారతదేశం యే మార్గం దూరదృష్టిలేదని, వాస్తవంగా, పండిత్ నెహ్రూ ప్రధాని అన్నారు. ఉభయులూ సంప్రదింపులకై మొగ్గుచూపడం ఆమోదాన్ని తెలియజేస్తూ విద్యార్థి సంఘాలు ఫెడరేషన్ బలపడుతున్నట్లు ఒక కరపత్రం కల్పించి ఒక అసత్య ప్రకటన చేశారు. విద్యార్థి ఫెడరేషన్ విశ్వవిద్యాలయ ఈ మత దురాహంకార ఉద్యమం ఎటువంటి సాంఘికాధిపత్యం కల్గిలేదని ఎ.ఐ.యస్.యఫ్, తమ పేరున వ్యక్తం చేయదలచాను.

ఆందోళనలో పాల్గొన్న ఆందోళనోద్యమానికి

రామచంద్రపురం విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీకి ప్రధాని ప్రారంభోత్సవం

హైదరాబాద్, డిసెంబరు 11

దేశంలో పరిశ్రమలు వృద్ధిపొందాలన్నా, వ్యవసాయోత్పత్తులు పెరగాలన్నా, విద్యుదుత్పత్తి శక్తి ఎక్కువ గావాలని భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం జరుపుతూ ప్రధాని శాస్త్రి నేడిక్కడ అన్నారు.

మనం సాధించిన స్వాతంత్ర్యంయొక్క చరితంగాని, దారిద్ర్యాన్ని నిర్మూలించాలనే మన కోరికయొక్క చరితం గాని దేశంలోని గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందనేలేదని అన్నారు. ఆధునిక ఈ వేళ దేశంలో వ్యవసాయోత్పత్తిని పెంచాలన్న దృఢ వాంఛను ఎంతో ప్రాముఖ్యం వుంది. అన్నారు.

ఆయన తమ ఉపన్యాసంలో ఇల్లా అన్నారు.

"వ్యవసాయోత్పత్తులను పెంచడంవలన ఎక్కువ విస్తీర్ణంగల ప్రాంతమూ, ఎక్కువ సంఖ్య ప్రజలూ సంపన్నులవుతారు. ఆర్థిక వ్యవస్థ వ్యవసాయోత్పత్తుల పెరుగుదల వలన మన కెంతో ప్రయోజనం చేకూరుతుంది."

అంతకు పూర్వం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎత్తిన ఒక అంశానికి సమాధానం ఇస్తూ ఆయన ఇల్లా అన్నారు.

"ముఖ్య మంత్రిగారు పరిశ్రమల కిస్తున్న ప్రాముఖ్యాన్ని వ్యవసాయానికి ఇస్తున్నట్లు కనపడదు. నాగార్జునసాగర్‌ను పూర్తి చేసే ఉద్దేశం కావలసిన ధనం వెతకడానికి ఇదుకు శ్రీ బ్రహ్మానందరెడ్డి పరిశ్రమలు ఎక్కువ కావాలంటున్నారు.

"పరిశ్రమల్ని వెనక్కి పెట్టాలని నా వుద్దేశం కాదు. నిజానికి నిరుద్యోగం తొలగాలన్నా, ఇతర సమస్యలు పరిష్కారం కావాలన్నా పరిశ్రమలుకూడా వ్యవసాయంతోపాటు వృద్ధి పొందాలిసిందే."

విద్యుదుత్పత్తిని పెంచవలసిన అవసరం గురించి చెప్తూ ఆయన ఇల్లా అన్నారు.

"పరిశ్రమలను నిర్మించుకు రావాలంటే విద్యుత్తు ఎక్కువ కావాలి. వ్యవసాయ రంగానికికూడా విద్యుత్తు కావాలి. అందువేత విద్యుత్తు అత్యవసరాలలో ఒకటి. పరిశ్రమ లకూ, వ్యవసాయానికికూడ. అందువేతనే విద్యుత్తుకు సర్వ ప్రాధాన్యం ఇవ్వాలి.

"దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటికి మన వుత్పత్తిశక్తి 20 లక్షల కిలోవాట్లు మాత్రమే. ఈనాటికి మూడు సంవత్సరాలకాలం అనంతరం కోటి కిలోవాటుకు కొంచెం పైచు వుత్పత్తి చేసుకొంటున్నాము. వాణగో ప్రణాళిక ఆఖరునాటికి 220 లక్షల కిలోవాట్ల వుత్పత్తి చెయ్యాలని ఆశిస్తున్నాము. చేయగలమనే నా అభిప్రాయం. విద్యుత్తు పాయంతో వ్యవసాయోత్పత్తులు పెంచగలమనీ, పరిశ్రమల నెక్కువగా నిర్మించగలమనీ ఆశిస్తున్నాము.

"మనదేశం శాంతికే కోరుతూంది. అందుచేత దాని గమ్యం ఒక్కటే. ప్రతి ఒక్కరికీ వృద్ధిపొందడానికి సంపన్నులు కావాలని, సమానావకాశాలు గల సమాజాన్ని నిర్మించాలని.

"అందుచేత మనం అనుకోనందానే మీద పడిన పాకిస్తానుకోరి యుద్ధంపంటి విషయాలమీద మన దృష్టిని లగ్నంచేయవలసి రావడం ఎంతో సిగ్గుస్కరంగావుంది. నన్నూ-దేశ్ క్రికెటే వ్యక్తిగత శ్రీ నెహ్రూ పాకిస్తానుతో విద్యుద్ధ సంధిని ప్రతిపాదించాడు. నేను ప్రధానమంత్రిని అయ్యాకకూడా దానినే అన్నాను. అయితే పాకిస్తాను దానికి ఒప్పుకోలేదు.

"పాకిస్తాన్ సమయం చూసి, దాడిచేసి, కాశ్మీర్‌ను కబళించాలని కలిపెట్టుకొనివున్నట్లు తోస్తుంది. అయితే భారతదేశం ఆయుధబలం చూసి తలవంచదు, ఇలాన్ని ఇలంతోనే ఎదుర్కొంటామని స్పష్టం చేశాము."

పాకిస్తాన్ అధ్యక్షుతో తాను జరపబోవు చర్చలనుగురించి మాట్లాడుతూ శ్రీ శాస్త్రి ఇల్లా అన్నాడు :

"తాష్కెంటులో అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌తో నేను జరపగల చర్చలు సర్వప్రజలకు తెలియజేయగలం అనుకోవడం లేదు. ఇరువురి మధ్య జరిగిన సంభాషణలు రహస్యంగా వుండాలని నా కోరిక.

"ఈవేళ ఆసియా, సోవియటు యూనియనులమధ్య సిద్ధాంత వైరుధ్యం వుంది. దాని రాజ్యాంగ వ్యవస్థలు వేరు. విధానాలు, కార్యక్రమాలూ భిన్నం. అయినా అవి రెండూ నేడు శాంతియుత సహజీవనాన్ని నమర్థిస్తున్నాయి. ఈ రెండు సహకారాలూ ఆ విధంగా సన్నిహితం కావడం నాకెంతో సంతోషదాయకంగా వుంది.

చైనా తన ఆశయాలను దౌర్జన్యంతో సాధించదలచింది. పాకిస్తాను బలప్రయోగంతో కాశ్మీర్‌ను కలుపుకోదలచింది.

శాంతి పద్ధతులతో తగాదా పరిష్కారం

హైదరాబాద్, డిసెంబరు 11

భారతదేశం తనకు గల తగాదాలన్నింటిని శాంతియుత పద్ధతులతోనే పరిష్కరించుకొంటుందని ప్రధాని శ్రీ శాస్త్రి నేడిక్కడ అన్నారు.

"కొంతమంది మనకి రావన్నా కట్ సంపుర్ణపై సంధానణం జరిపి, దాని పరిష్కరించాలను కొన్నను. శాంతియుత సంప్రదింపులద్వారా మన తగవులన్నీ పరిష్కరించుకోగలమని లండన్‌లో శ్రీ అయూబ్‌ఖాన్‌తో చెప్పాను. అయితే పాకిస్తాను బలప్రయోగ పద్ధతినే వట్టుకుంది. ఇంక మన స్వాతంత్ర్యాన్ని, సమగ్రతనూ కాపాడుకొనే ఉండుకు మనమూ పోరాడవలసివస్తుంది."

ప్రధాని రాష్ట్రపతిభవన్‌లో అబ్దుల్‌కలామ్ ఆజాద్, లక్నోస్టోరా ఓరియంటల్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్‌ల సభ్యుల సమావేశంలో మాట్లాడేసేం.

పై రెండు సంస్థలూ ప్రచురించిన రెండు పరిశోధన గ్రంథాలను శ్రీ శాస్త్రి నేడు ఆవిష్కరించారు.

ప్రధాని శాస్త్రి దేశానికి చేసిన సేవను ఉగ్గడిస్తూ పై రెండు సంస్థలవారూ సంయుక్తంగా ప్రచురించిన "మహామహోపాధ్యాయ ప్రధానికి మహోపకారం చేశారు. దానిని విగూర్చి మాట్లాడుతూ నాయకులు ప్రజకి వుండగా వారిని పొగడుతూ గ్రంథాలు వ్రాయడంవలన వారికి గర్వం, దురహంకారం కలిగి ప్రమాదం వుందన్నారు. శ్రీ శాస్త్రి.

"ఇప్పుడేమో ఇచ్చేయ, తీసుకొంటాను, కాని, ఇటువంటి ప్రచురణ నింకెప్పుడూ తీసుకోను." అన్నారు.

ప్రధానికి రాష్ట్రంలో 8 లక్షల గ్రాముల బంగారం సమర్పణ

హైదరాబాద్, డిసెంబరు 11

ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రికి బంగారు దాన్లను పెట్టుబడిగా 6½ లక్షల గ్రాముల బంగారం సమర్పించడంజరిగింది.

నిజాం నవాబు 4,25,000 గ్రాముల బంగారాన్ని, తిరుపతి తిరుమల దేవస్థానం 1,25,000 గ్రాముల బంగారాన్ని దాన్లక్రింద మదుపు పెట్టింది.

రాష్ట్రంలోని వివిధ దేవస్థానాలు మరో 50 వేలగ్రాముల వరకు నేడు యిచ్చాయి.

ప్రముఖ సినీనటుడు శ్రీ యన్. టి. రామారావు నాయకత్వాన ప్రదర్శనద్వారా సేకరించిన బంగారు ఉంగరాలు, గొలుసులతో చేసిన పెద్దదండను ప్రత్యేకంగా ఏర్పాటుచేసి ఉత్సవంలో ప్రధానికి అందచేశారు. ఇదేకాక మరో 8 లక్షల రూపాయలను కూడా ఇచ్చారు.

నిజాము మదుపు

హైదరాబాద్, డిసెంబరు 11

40 వేల బంగారు నాణెములు రూపంలో నిజాము నవాబు బంగారు దాన్ల పరకానికి 4 లక్షల 25 వేల గ్రాముల బంగారాన్ని మదుపు పెట్టినట్లు నిజాం ఆర్థిక సలహాదారు శ్రీ సి. వి. రామారావుద్వారా నేడిక్కడ రాజ్‌భవన్‌లో ప్రధాని శ్రీ శాస్త్రికి లేఖద్వారా తెలియజేశారు.

ఆ నాణెములలో 15 వేలు ఆపురూపమైన వనీ, మొలక చక్రవర్తుల కాలంనాటివనీ, వాటిలో కొన్ని చేతితో చేయబడినవనీ, ఒక్కొక్కటి 5 తులాలవరకూ తూచుతున్నాయనీ ఆయన పత్రికా విలేకరులతో చెప్పారు.

విద్యుత్శక్తి సప్లయిలో 20 శాతం కోత ముదిరినకుల తమగురల రాష్ట్రంలోని కార్మికుల వర్గీకరణలో తీవ్రపరిణామాలు కలగజేస్తుందని మంత్రి గుమూర్తి చెప్పారు.

యుద్ధ విరమణను పాకిస్తాన్ పాటించకుంటే-

తాష్కెంట్ చర్చల ప్రయోజనం పుండదని శాస్త్రి

హైదరాబాద్, డిసెంబరు 11

పాకిస్తాను మనస్ఫూర్తిగా యుద్ధవిరమణను పాటించి, ఫిరంగులూ, మరఫిరంగుల నోరు నొక్కకపోతే తాష్కెంట్‌లో అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌తో నేను జరిపే చర్చలు నిష్ప్రయోజనమని ప్రధాని శ్రీ శాస్త్రి నేటిరాత్రి ఫతేమైదాన్ బహిరంగసభలో అన్నారు.

సభకు 50 వేలకు పైగా ప్రజలు హాజరయ్యారు.

నేను యుద్ధవిరమణ అమలులో వుంది. కాని పాకిస్తాన్ ప్రతిదినము దానిని అతిక్రమిస్తూంది. ఆ అతిక్రమణను బలప్రయోగంతో ఎదుర్కొన తప్పదు లేదు.

శాంతి స్నేహానికి మారుపేరుకు తుండే మోనన్న ఆశతో తాష్కెంట్ సమావేశాలకు వెడుతున్నాను. అది జరగకపోతే మనం నిస్సహాయతతో వహో దేశంలోప్రవేశించి ఒక్కడూ - ఆ పరిస్థితిని ధైర్యంతో, దృఢనిశ్చయంతో ఎదుర్కొనవలసి వుంటుంది.

"మన సమస్యలన్నీ కనుగుణమైన పరిష్కార మార్గాన్ని పట్టుకోవాలనే ఆశతోనే తాష్కెంట్ సమావేశానికి భారత దేశం సంసిద్ధ మయింది. అటువంటి పరిష్కారం దొరికితే మనం సంతోష పడతాం. కాని పరిస్థితి ఏమీ బాగులేదు. అక్కడకు వెళ్ళి కూర్చుంటే పరిష్కారం అయిపోతుందనేది ఏమీలేదు. అంత సులభంకాదు. బాగుగట్టిగా పని చెయ్యాలి.

"దర్బలో మనదృక్పథం ఎల్లా వుంటుందో సోవియట్ ప్రధానికి బాగా కార్యదర్శికి, పాకిస్తాన్ అధ్యక్షునికి తెలియ పరచాం. అది దృష్టిలో వుంచుకొనే ఎవరయినా మాట్లాడవలసి వుంటుంది.

చైనా దాని ప్రమాదాన్ని పెర్కొంటూ చైనా - పాకిస్తానుల కలయికవలన ఆ ప్రమాదం మరింత ఎక్కువగా వున్నదన్నాడు.

"చైనా దూరాక్రమణ దర్యాప్తు జరిపితే భారతదేశం సహకరిస్తుంది. అది భారతదేశం మీదవాడిచేస్తే వెనక్కి తరగక తప్పదు. తాను చేస్తున్న పనుల అనౌచిత్యాన్ని చైనా ఒక్కమారు తిరిగి చూచుకోవాలని నా కోరిక.

"ఈవేళ అమెరికా, సోవియటు యూనియనులమధ్య సిద్ధాంత వైరుధ్యం వుంది. దాని రాజ్యాంగ వ్యవస్థలు వేరు. విధానాలు, కార్యక్రమాలూ భిన్నం. అయినా అవి రెండూ నేడు శాంతియుత సహజీవనాన్ని సమర్థిస్తున్నాయి. ఈ రెండు సహకారాలూ ఆ విధంగా సన్నిహితం కావడం నాకెంతో సంతోషదాయకంగా వుంది.

చైనా తన ఆశయాలను దౌర్జన్యంతో సాధించదలచింది. పాకిస్తాను బలప్రయోగంతో కాశ్మీర్‌ను కలుపుకోదలచింది.

భారత్‌కు రూ. 2½ కోట్ల ఈజిప్టుబియ్యం సప్లయి

న్యూఢిల్లీ, డిసెంబరు 11

1965 - 66 సంవత్సరంలో భారత దేశానికి ఇతోధికంగా బియ్యం సప్లయి చేయటానికి ఈజిప్టు అంగీకరించింది.

ఈ విషయమై భారత - ఈజిప్టు దేశాల మధ్య నేడు చర్చలు మార్పిడి జరిగింది.

ఈఒప్పందంప్రకారం ఈజిప్టు1965-66లో 2.5 కోట్ల రూపాయల విలువగల బియ్యాన్ని మనకి అమ్ముతుంది.

ఇదివరకు ఇచ్చిన దేశాల మధ్య జరిగిన ఒప్పందాల అమలును గురించి సమీక్ష జరిగిన తరువాత ఈ ఒప్పందం కుదిరింది.

ఈరోజు కుదిరిన ఒప్పందం ప్రకారం 65-66 లో రూ. 16 కోట్ల విలువగల పామాయిల్ పత్తి, రూ. 12.5 లక్షల విలువగల పెరివిజన్ నెట్టు ఈజిప్టు సప్లయి చేస్తుంది.

భారతదేశం రసాయనాలు, మందులు పదార్థాలు, విద్యుత్ మోటార్లు, డీజిల్ ఇంజిన్లు వగైరా దాని ఎగుమతులు పెంచుకుంది.

ఈనెల రెండవ తేదీన రిపోర్టయిన వాణిజ్య ప్రతినిధివర్గం వాణిజ్యమంత్రి శ్రీ మహాదేవ్ శర్మ. నూనె శాఖమంత్రి శ్రీ కపీర్ కలసి కున్నది.

సైగాన్ సమీపంలో గెరిల్లాల చక్రబంధం

5 రోజుల నుంచి ప్రభుత్వ సైన్యాలకు అపార నష్టం

సైగాన్, డిసెంబరు 11

సైగాన్ సమీపంలో సమాధి వేయుమందికి పైగావున్న గెరిల్లాలు కొన్ని బెటాలియన్ల ప్రభుత్వ దళాలను చుట్టుముట్టి ఫిరంగులు మరకుహాయిలతో కాల్పులు జరుపుతూ, 5 రోజుల నుంచి ప్రభుత్వ సైన్యాలకు అపారనష్టం కలిగిస్తున్నారు.

సైగాన్‌కు నైరుతిగా 35 మైళ్ళలో ఈ పోరు సాగుతున్నదని సైగాన్‌లోని అమెరికా ప్రతినిధి అన్నాడు.

ప్రభుత్వ సైన్యాలకు అండగా విమానాలు వెళ్ళి దాడులు జరిపాయని. ఈ దాడుల్లో 47 భవనాలు నేలమట్టం అయినాయని ఆయన అన్నాడు.

నిన్న అమెరికన్ B-52 బాంబర్లు గూఢ గెరిల్లాలపై దాడికి వెళ్ళాయి.

దక్షిణ వియత్నాం ఉత్తర ప్రాంతంలోను, సెంట్రల్ కోస్తా ప్రాంతంలోను గెరిల్లాలు విజృంభించి ప్రభుత్వ సైన్యాలకు నష్టం కలిగిస్తున్నారు.

కమ్యూనిజాన్ని తుడిచివేయటం అసాధ్యం

సుకర్నో హెచ్చరిక

జకార్తా, డిసెంబరు 11

ఇండోనేషియా నుండి కమ్యూనిజాన్ని తుడిచివేస్తే ఇండోనేషియా-ఇండోనేషియా ఎంతోకాలం మనగల్గేలా సుకర్నో నేడిక్కడ హెచ్చరించాడు. కమ్యూనిజాన్ని తుడిచి వేయటం అసాధ్యమన్నారు.

దేశంలోని వివిధ ప్రాంతాలలో, కమ్యూనిస్టు పార్టీ కాలు వాటంగల అని రద్దవుతున్న సంగతిని ప్రస్తావించి, తమంత తామే పార్టీ కాలిని కమ్యూనిస్టులు ఇప్పుడు రద్దు చేసుకున్నా లేనిపక్షంలో ఏదో ఒకప్పుడు తిరిగి తలెత్తక మానదని వైస్రాయికొమరను హెచ్చరించారు. "కాలరద్దు అనేవి గెరిల్లా వ్యూహం లాంటిది. వారిపై దాడిజరిపితే చేతికి చిక్కకుండా ఎగిరిపోతారు." అని అన్నారు.

సైనిక ఎత్తుగడలు నుద్దేశించి సుకర్నో ప్రసంగిస్తూ, "శాంతి వాదాన్నిగాని లేక మతాన్నిగాని, లేక సోషలిజాన్నిగాని - అందే కమ్యూనిజాన్ని గాని తుడిచివేస్తే ఇండోనేషియా అనేది ఉండదు" అన్నాడు.

"సోషలిస్టుతత్వ విధానం - దానిని కమ్యూనిజం అన్నా, మార్క్సిజం అన్నా-అది ఒక యిద్దర్థ వాదం. దానిని మనంఅనలేము.

"ఇండోనేషియాలోని శాంతిని ఏ విధంగా అయితే తుడిచివేయలేమో అలాగే ఆ సిద్ధాంతాన్ని తుడిచివేయలేము" అని అన్నారు.

అస్సాం సరిహద్దులో పాకిస్తాన్ కాల్పులు

షిల్లాంగ్, డిసెంబరు 11

అస్సాం-తూర్పు పాకిస్తాన్ సరిహద్దుల్లో పర్వత్ ప్రాంతంలో, పాకిస్తాన్ దళాలు భారీఎత్తున కాల్పులు జరుపుతున్నాయని ప్రభుత్వ ప్రతినిధి నేడిక్కడ తెలిపాడు.

డిసెంబరు నాలుగుంచి ఈ ప్రాంతంలో పాకిస్తాన్ సైనికులు కాల్పులు జరుపుతున్నారు గడచిన వారంలో మొత్తం 31 వేల రౌండ్లు కాల్పులు జరిపారు.

భారత సైనికులు ఆత్మరక్షణార్థం విన్న జరిపిన కాల్పుల వల్ల నలుగు పాక్ సైనికులు గాయపడ్డారు.

ఆరు పరిశ్రమలకు సుంకాల రక్షణల తొలగింపు

న్యూఢిల్లీ, డిసెంబరు 11

ఆరు పరిశ్రమలకు ఇంతవరకూ ఇస్తున్న సుంకాల రక్షణను రద్దుచేయడానికి నేడు రాజ్యసభ అమోదం తెలిపింది. అగ్గిపెట్టెలు, గాజువస్తువులు, ఎలక్ట్రిక్ మోటార్లు, మోటారు కార్ల స్పార్కింగ్‌ప్లగ్‌లు ఈ పరంగా సుంకాల రక్షణ తొలగిందబడిన పరిశ్రమలలో వున్నాయి.

భారతీయ సుంకాల (సవరణ) బిల్లుపై చర్చ సందర్భంగా వాణిజ్య మంత్రి శ్రీ మహాదేవ్‌శాస్త్రి మాట్లాడుతూ సుంకాల రక్షణ తొలగిందబడిన పరిశ్రమలలో గాజువస్తువులు, ఎలక్ట్రిక్ మోటార్లు, మోటారు కార్ల స్పార్కింగ్‌ప్లగ్‌లు ఈ పరంగా సుంకాల రక్షణ తొలగిందబడిన పరిశ్రమలలో వున్నాయి.

భారతీయ సుంకాల (సవరణ) బిల్లుపై చర్చ సందర్భంగా వాణిజ్య మంత్రి శ్రీ మహాదేవ్‌శాస్త్రి మాట్లాడుతూ సుంకాల రక్షణ పొందుతున్న పరిశ్రమలు అనుచిత లాభాలు పొందడాన్ని అంగీకరించడము అన్నాడు. "పరిశ్రమల అభివృద్ధికి రక్షణ కలిగించాలనేది ప్రభుత్వ మూల విధానం. అనుచితముగాను రక్షణ పొందిన పరిశ్రమలు తమ సమస్యలను వంచిపెట్టినా గట్టి చర్యలు తీసుకోవలసిన్నే." అన్నారు.

రక్షణ సుంకాలను దుర్వినియోగ పరచిన పరిశ్రమలమీద గట్టి చర్యలు తీసుకోవాలని (కేరళ కాంగ్రెసు) శ్రీ మాథెర్ జాన్ సి ఫ్ అన్నాడు.

సిలను ప్రవేశపెడుతూ శ్రీ సాహ్ ఇల్లా అన్నాడు:

"సుంకాల రక్షణ తొలగించబడుతున్నా ఈ పరిశ్రమలమీద జరుపుకోవడం. ఆ పరుగులు విడిగాలనుంచి తెప్పించడం పుంజడు, ఆ విధంగా దానికి రక్షణ వుండనేవుంటుంది."

పశ్చిమ కోస్తాలో తుఫాను బీభత్సం

హాకిమ్, డిసెంబరు 11

కొంకణతీరంలో నిన్న రేగిన తుఫాను వలన సముద్రంలో రెండు నావలు మునిగిపోయి నలుగురు మరణించినట్లు వార్తలు తెలుస్తున్నాయి.

నిన్న క్వార్టర్ పర్సింగా ఏర్పరించిన తుఫాను ఉత్తరంగా ప్రయాణించి నేడుదయానికి దాదాపుగా దక్షిణంగా 150 కిలోమీటర్ల దూరానికి వచ్చింది.

తుఫాను మూలంగా నిన్నా ఈవేళా కోస్తా నౌకా ప్రయాణాలు, దేశవాళీ పడవల కదలికలు నిలిచిపోయాయి.

కేంద్ర ఉద్యోగుల రుణభారం తగ్గించడానికి పథకం

న్యూఢిల్లీ, డిసెంబరు 10

కేంద్రప్రభుత్వ ఉద్యోగుల్లో ప్రత్యేకించి తక్కువ ఆదాయం వచ్చేవారిలో పెరిగిపోయిన పెద్ద రుణభారాన్ని తగ్గించడానికి అల్పాదాయం గలవారికి నరసమైన వడ్డీపైన ఆర్థికసహాయం చేయడానికి ఒక ముసాయిదా పథకం రూపొందించబడింది అని హోంశాఖ ఉపమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడు రాజ్యసభలో శ్రీ డి. యం. కొర్యా ప్రశ్నకు సమాధానంగా చెప్పాడు.

'భారత-పాక్ మధ్య నిరాక్రమణ సంధి జరగాలి'

యస్.యం. జోషి డిమాండ్

రాయపూర్, డిసెంబరు 11

తాష్కెంట్ సమావేశంలో భారత ప్రధాని శ్రీ శాస్త్రి, పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌తో నిరాక్రమణ సంధి చేసుకోవాలని, సార్వజనికతే సంయుక్త రక్షణ ఒప్పందాన్ని కూడా చేసుకోవాలని సంయుక్త సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ యస్. యం. జోషి నేడిక్కడ అన్నారు.

"భారత - పాక్ దేశాల మధ్య నిరాక్రమణ సంధి జరిగి తాష్కెంట్ సమావేశం పూర్తిగా నిష్ఫలం కాదోవని" ఆయన అన్నారు.

ఉభయ దేశాల మధ్యగల వివిధ సమస్యల పరిష్కారానికి భారత - పాక్‌లు సమాన్యగా ఏర్పడడం ఉత్తమమన్న తమపార్టీ సూచనను ఆయన పునరుద్ఘాటించారు.

'పంచ సమస్యలపై యుగోస్లావియా-భారత్‌ల ఏకాభిప్రాయం'

న్యూఢిల్లీ, డిసెంబరు 11

యుగోస్లావియా విదేశాంగాశాఖ ఉపమంత్రి పాలివిక్ నేడు కూడా భారతదేశ రాజధానిలో దర్శనం కొనసాగించాడు.

భారత-పాక్ సంక్షుణను సంబంధించిన సమస్యలను గురించి తాష్కెంట్‌లో జరగనున్న శాస్త్రి - అయూబ్ సమావేశాన్ని గురించి కూడా చర్చించారు.

అంతర్జాతీయ పరిస్థితులపై ఉభయదేశాల అభిప్రాయాలలో సామ్యం ఏర్పడుతున్నట్లు వెల్లడైందని అధికార వర్గాలు తెల్పుతున్నాయి.

భారత్‌కు సహాయపడేందుకు తూర్పు జర్మనీ సంసిద్ధత

ఢిల్లీలోని జర్మనీ వాణిజ్య ప్రతినిధి పత్రికాగోష్ఠి

న్యూఢిల్లీ, డిసెంబరు 11

భారత దేశానికి సహకారంగా సహాయం అవసరం తూర్పు జర్మనీ వాణిజ్యపరమైన ప్రతినిధి డా. రిచర్డ్ జర్మన్ నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపాదించిన నాయకుడు హెచ్చరిస్తే ఏమీ నేడిక్కడ అన్నారు.

గడిచిన రెండు ప్రపంచ యుద్ధాలకు కారణమయిన జర్మనీ రెండు మూడో యుద్ధానికి దారి తీయకుండా చూడటానికి తమ దేశం సర్వప్రయత్నాలు చేస్తున్నదని ఏమర్ అన్నారు.

తూర్పు జర్మనీ వాణిజ్య ప్రతినిధివర్గ నాయకుడుగా ఏమర్ నిముసికు లయినాక, పత్రికా గోష్ఠిలో పాల్గొనడం ఇదే మొదటి సారి.

కనీసం ప్రపంచ శాంతి రక్షణవ్యవస్థకైనా తూర్పుజర్మనీ భారతదేశంతోపాటు, శాంతి కోరే దేశాలు గుర్తించాలని అన్నారు.

పోస్టుడాం ఒప్పందాన్ని గమనిస్తే అచ్చి తంగా అమలు జరిపేటట్లయితే, పశ్చిమ జర్మనీ భారతదేశానికి వ్యతిరేకంగా అయుధాలను, టాంకు విధ్వంసక పరికరాలను సరఫరా చేయలేదని అన్నారు. ఇటీవల భారత-పాక్ యుద్ధంలో పాకిస్తాన్ సైన్యాలు వాడిన జర్మనీ సవ్వయి చేసిన బాంబులను ఎత్తి చూపగా ఎద్దేవాక టాంకు విధ్వంసక పరికరాలు ప్రమాదకరమైన సంగతి నిజాలాంధ్ర పాఠకులకు విదితమే.

ఏమర్ ఇంకా ఇలా అన్నారు :

"ఈరోజు టాంకు విధ్వంసక పరికరాలు కావచ్చు. రేపు అవి అయుధాలన్నైనా వచ్చిన జర్మనీ పాకిస్తానుకు యివ్వరని నమ్మకంలేదు.

అణ్వాయుధాల పరిశోధనలోనూ పశ్చిమ జర్మనీ స్వతంత్రమవుతోంది. నాటోకూటమి ఏర్పడిందు క్రింద పశ్చిమ దేశాల పశ్చిమ జర్మనీకి అణుశక్తి యుద్ధాలు ఇచ్చేటప్పుడు అణ్వాయుధాలను తయారు చేసుకోగల స్థితిలో పశ్చిమ జర్మనీవుంది.

భారతదేశంపై చైనా జరిపిన దాడిని తూర్పు జర్మనీ ఖండించింది. ఇటీవల పాకిస్తాన్‌తో భారతదేశానికి ఏర్పడిన పర్యవసానంలో మేము భారతదేశాన్ని బలపర్చాము.

భారతదేశం ఆహారరంగంలో ప్రస్తుతంకల్పిస్తున్న పరిస్థితిని ఎదుర్కొంటున్న దృష్ట్యా, 25 లక్షల టన్నుల రసాయనికఎరువుల్ని అవసరంగా ఎగుమతి చేయడానికి తూర్పుజర్మనీ అంగీకరించింది. 66 వందల టన్నుల క్రిమిసంహారక మందులు తయారీకి కావలసిన ముడిపదార్థాలను ఇవ్వటానికి అంగీకరించింది.

భారతదేశానికి మేము అనేకవిధాలసహాయం సరఫరాకి పిలుస్తుంది. అయితే దీర్ఘకాలిక ప్రాతిపదికపై ఇరు దేశాల మధ్య ఒప్పందాలు కుదిరితే ఇచ్చేవ్యం. వాణిజ్య ప్రతినిధి భారత దేశానికి మేము ఋణ సహాయం చేయడానికి పిలుస్తుంది.

అంతర్జాతీయ శ్రమవిభజన ప్రాతిపదికపై భారత దేశం అనేకరకాల వస్తువుల్ని తయారు చేసి మాకు అమ్మగలదు. అలాగే మా దేశం కూడా.

అవసర మయిన యంత్రాలను ఇవ్వడం ద్వారా మేమున్యూస్‌ప్రింట్ ఉత్పత్తికి సహాయం అందగలదు. అయితే ప్రస్తుతం భారతదేశం ఎదుర్కొంటున్న న్యూస్‌ప్రింట్ కొరతను తీరడానికి తూర్పు జర్మనీ న్యూస్‌ప్రింట్‌ను సప్లయి చేయగలదో లేదో వెంటనే చెప్పలేనన్నాడు.

ఏమర్ భారతదేశానికి అపరిచితుడు కాదు. 1956 నుండి 46 వరకు ఎక్కువ భారతదేశంలోనే వున్నాడు. భారత జాతీయ ఉద్యమంలో ప్రముఖపాత్ర వహించాడు.

1958 నుండి 62 వరకు భారతదేశంలోని తూర్పు జర్మనీ వాణిజ్య ప్రతినిధి వర్గానికి డిప్యూటీ నాయకుడుగా వున్నాడు.

ప్రధాన మంత్రికి పిల్లలమర్రి మెమొరాండం

రాయలసీమ కరువు నివారణ పథకాలకు రు. 25 కోట్లు గ్రాంటు యివ్వాలని విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబరు 11

రాయలసీమలో శాశ్వత కరువు నివారణ పథకాలు చేపట్టడానికి వీలుగా ఆంధ్రప్రభుత్వానికి కేంద్రం 25 కోట్ల రూపాయలు గ్రాంటుగా ఇవ్వాలని రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు నాయకత్వాన ప్రధానిశాస్త్రిని కలుసుకొన్న కమ్యూనిస్టు శాసన సభ్యుల ప్రతినిధి వర్గం కోరింది.

ప్రధానమంత్రిని కలుసుకున్న ప్రతినిధి వర్గంలో శాసన సభ్యులు అనంతపురం జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి, శాసనసభ్యులు సత్యలింగప్ప, పుల్లారెడ్డి, పుచ్చలపల్లి సుందరయ్య ఉన్నారు.

రాష్ట్రంలో ఈనాటికున్న క్లిష్ట పరిస్థితి దృష్ట్యా, గుంటూరు, పులివెందుల, నర్సాపురం లోక్సభ ఎన్నికలవల్ల సంభవించిన ప్రాధాన్యతనుబట్టి రాష్ట్ర ప్రభుత్వానికి అనుమతి యివ్వాలని కోరారు.

రాయలసీమ తదితర జిల్లాలలో తాగునీరు జలాలను ఇవ్వడానికి తీసేందుకు అవసరమయిన సర్వే జరపాలని, బావుల త్రవ్వకానికి సబ్సిడీ యివ్వాలని కూడా కోరారు.

4 వత్సరాలకాలంలోనయినా ప్రాంతంలో కొన్ని పెద్ద పరిశ్రమలు స్థాపించాలని కోరారు.

రాయలసీమ అభివృద్ధికి సాంకేతిక ప్రణాళికతో "అభివృద్ధి బోర్డును" ఏర్పరచాలని కోరారు.

ప్రముఖ కాంతి స్థానానికి అంతర్జాతీయ సహకారాభివృద్ధికి ఆశీస్సులు మరింత బాగుగా కృషి సల్పేందుకు అవకాశాలను కల్పించేందుకై ఈవర్యాన ఉద్దేశించి బడ్జెట్టు.

ప్రముఖ సమస్యలపై భారతదేశ అభిప్రాయాలను తెలుపుతున్న యుగోస్లావియా మంత్రి ఇస్త్రబుమంది నేడు కొలంబో వెళ్ళారు. అతడ్వాత అయన బ్యాంకాక్, ఇథోపియాలను కూడా సందర్శిస్తాడు.

రష్యన్ భాషలో శివాజీ జీవితం

బొంబాయి, డిసెంబరు 12

"శివాజీ కాలంలో పశ్చిమ భారతం" అనే పరిశోధనా సోవియట్ చారిత్రకారుడు ప్రొఫెసర్ యూరీ, పెట్టింపో వ్రాసిన ఉద్గ్రంథం మరు రెండేళ్లలో ప్రచురించబడనున్నట్లు తెలుస్తున్నది.

ఈ గ్రంథం భారతదేశ శివాజీ పరిపాలనను కూడా ప్రతిబింబిస్తుందని పెట్టింపో తెలిపాడు.

ఈ ఉద్గ్రంథ రచనను పెట్టింపో ప్రముఖ మరాఠీ చరిత్రకారుల సహాయం తీసుకుంటున్నారు.

దీనికి సంబంధించిన చారిత్రక పత్రాలన్నింటి పరిశోధనకు ఈ సోవియట్ చరిత్రకారుడు మరాఠీ, మోడీ భాషలను నేర్చుకున్నాడు. 1800 కి పూర్వమే రష్యన్ మరాఠీ నేర్చుకొనడం ప్రారంభించాడని ఆయన అన్నాడు. మొదటిసారి మరాఠీ - రష్యన్, రష్యన్ - మరాఠీ నిఘంటువు 1902 లో ప్రచురించబడింది.

ప్రొఫెసర్ పెట్టింపో లెనిన్‌గ్రాడ్ విశ్వవిద్యాలయంలో భారతీయ చరిత్ర అధ్యాపకుడు ఈయన పరిశోధన విమిత్తమై అనేక వ్యాయాలు భారత దేశానికి వచ్చారు. ప్రస్తుతం బరోడా విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్నారు.

డి టెస్యూల విడుదల మరల అరెస్టు

పాటియాలా, డిసెంబరు 11

శ్రీ హర్నిక్‌సింగ్‌ధర్మల్, మరి అయిదుగురు మార్క్సిస్టు కమ్యూనిస్టులను విడుదల చేసిన వెంటనే పోలీసులు మరల దేశరక్షణ చట్టంక్రింద అరెస్టు చేశారు.

వారి కి డిటెన్షను ఆర్డరు సరిగా లేదని సుప్రీం కోర్టు హైకోర్టు అభిప్రాయపడి వారి విడుదలకు ఆదేశించింది.

వారు జైలు బయటకురాగానే కొత్త ఆర్డర్లతో మరల అరెస్టు చేయబడ

రేడియో

మంగళవారం, డిసెంబరు 14
శక 1887 మార్గశిర 23

విజయవాడ

357.1 మీ (840 కిలోసై.)

ఉదయం: 6-30 వందేమాతరం, సుప్రభాతం - ప్రసార వేళలు: 6-40 ఆం. వా: 6-45 భక్తిరంజని - 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె. వా: 7-15 ప్రాంజలి; 7-30 సంగీత కిటకిట; 8-0 ఆం. వా: 8-15 హిం. వా. 8-30 తె. ఎస్. వెంకట్రామన్; 9.00 సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 ఉన్నత పాఠశాలలకు హైదరాబాదు: 12-05 గానసుధ; 12-15 వార్తలు. వ్యాఖ్యలు దేశభక్తి గీతం: 12.30 కార్మికులకు హైదరాబాదు 1.00 వనితావాణి; 1.30 ఆం. వా: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 సాంకేతిక ప్రకటనలు; 5-35 లలిత సంగీతం: 6.00 ఆం. వా: 6-05 పురాణకాలక్షేపం: 6 15 ప్రాం. వా: 6-25 ప్రస్తుతాంశం: 6-30 రేడియో గోష్ఠి హై. రిలే; 7.00 తె. వా: 7-15 దీక్ష ప్రకటనలు, ధరలు; 7-30 సంగీత సమ్మేళన్; 8-55 ప్రస్తుతాంశం: 9-0 ఆం. వా: 9-15 ఆంగ్లం: 9-25 విరామ సంగీతం: 9-30 సంగీత సమ్మేళన్; 11.00 ఆం. వా: 11-05 వాతావరణసూచన-జనగణమన - సమాప్తి.

హైదరాబాద్ - ఏ

(405.4 మీ (740 కిలోసై.)

ఉదయం: 6-30 వందేమాతరం - కార్యక్రమవివరణ: 6-40 ఆం. వా: 6-45 భక్తిరంజని; 6-55 సూక్తి ముక్తావళి: 7-00 తె. వా: 7-15 పి. రిలే: 7-30 తె. ఆర్. సుబ్రహ్మణ్యం: 8-00 ఆం. వా: 8-15 సంకీర్తనం: 8-30 పి. వలే: 9-00 ప్రసార సమాప్తి.

11-45 ఉన్నత పాఠశాలకు: 12-05 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు: 1-00 మి. రి: 1-30 ఆం. వా: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 సుగం సంగీత్. 2-10 ఉ. వా: 2-20 సుద్ధ సంగీత్: 2-30 హైమ్యాళ్కు: 3.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 మి. వలే: 6-00 ఆం. వా: 6-05 ప్రాం. వా - ఉర్దూ: 6-15 ప్రాం. వా: 6-25 ప్రస్తుతాంశం: 6-30 గ్రామస్థులరేడియోగోష్ఠి; 7.0 తె. వా: 7-15 దీక్ష - ధరలు: 7-30 సంగీత్ సమ్మేళన్: 8-55 ప్రస్తుతాంశం: 9-00 ఆం. వా: 9-15 ఉ. వా: 9-30 సంగీత్ సమ్మేళన్: 11-00 ఆం. వా: 11-05 వేటి భావన - జన గణ మన - సమాప్తి.

కడప

265.5 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 5-30 నుంచి రాత్రి 9-30 వరకు

30.42 మీ (9865 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)
ఉదయం: 6-30 హై. ఎ. వలె: 7-45 సమాప్తి.
41.02 మీ (6120 కిలోసై)
8-00 హై. ఎ. వలె: 9-30 సమాప్తి
42.02 మీ (7140 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)
11.45 హై. ఎ. వలె: 12.05 సమాప్తి.
మధ్యాహ్నం: 12-30 హై. ఎ. వలె: 3.10 తె. ఆర్. సుబ్రహ్మణ్యం: 2.30 హై. ఎ. వలె: 3-00 ప్రసార సమాప్తి.
60.12 మీ (4990 కిలోసై)
సాయంత్రం: 5-30 హై. ఎ. వలె: 7-00 తె. వా: 7-15 హై. ఎ. వలె: 8-55 హై. ఎ: వలె: 9-15 ఆంగ్లం: 9-30 హై. ఎ. వలె. 11-05 నేటిభావన-జన గణ మన - సమాప్తి.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై.)

ఉదయం: 6-30 వందేమాతరం-మంగళగానం: 6-35 నేటి కార్యక్రమవివరణ: 6-40 ఆం. వా: 6-45 తువిప్పాడలిగళ్; 7-0 తె. వా: 193.5 మీటర్లపై గూడా) 7-15 రవీంద్ర సంగీత్ - తెలుగు: 7-30 సంగీతాభ్యాసం: 8.00 ఆం. వా: 8-15 ప్రసార సమాప్తి.
211.3 మీ. (14.20 కిలోసై)
మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్య సంగీతం: 1-30 ఆం. వా: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 చిత్రగానం: 2.10 సమాప్తి.
(5-30 నుండి 6.40 వరకు 60.98 మీ. వైగూడా)
సాయంత్రం 5-30 పాశ్చాత్య సంగీతం: 6.00 ఆం. వా: 6-05 ప్రాంతీయ తెలుగిగళ్: (193.5 మీటర్లపై గూడా) 6.20 స్థానిక ప్రకటనలు - వాణిజ్య వార్తలు - కార్యక్రమ వివరణ: 6.35 పి. రామ సంగీతం: 6.40 కమలా అయ్యర్తామ: వీణ: 7-00 తె. వా: 7-15 పుస్తక పరిచయము (తెలుగు): 7-25 లోకలపరిచయము: 7.30 గీతమాలిక: 8-00 చిత్రగానం: 8-30 రేడియో ధి. రిలే: 8.55 ప్రస్తుతాంశం: 9.00 ఆం. వా: 9-15 ఆంగ్లం: 9.30 పాశ్చాత్య సంగీతం: 10.30 జనగణమన. ప్రసార సమాప్తి.



For your Library

Marxist Leninist Literature

	Pages	Rs. Ps
Manifesto of the Communist Party — Marx & Engels	103	0-20
The German Ideology ,,	736	4-00
Dialectics of Nature — Engels	407	1-50
Lenin collected works, Vol 19	612	1-40
,, ,, 20	628	1-40
,, ,, 22	388	1-40
Lenin Selected works (Three Volume Edition) Vol. I	935	8-25 for set
,, II	864	
,, III	912	
On the Foreign Policy of the Soviet State —V. I. Lenin	497	1-75
Materialism & Empirio Criticism ,,	367	1-25
Questions of Socialist Organisation of the Economy ,,	405	1-50
Problems of Building Socialism and Communism in the USSR ,,	95	0-20
V. I. Lenin A Short Biography	140	0-65
About Lenin - A Collection	221	1-50
The Principles of National Self-Determination in Soviet Foreign Policy —G. Starushenko	240	1-05
Lenin on the party and the People N Yermo Ovich	53	0-20
Problems of War and Peace —B. Leontyev	39	0-15
From Socialism to Communism —P. Yudin	100	0-70
Man's Road to Progress —Ed. L.F. Ilyichov	254	1-00

Postage Extra. *Order from*

Visalaandhra Publishing House,
Eluru Road Centre : Vijayawada-2

Visalaandhra Book House,
Sultan Bazar : Hyderabad.

ADMARK

పరిశ్రమల్లో ప్రమాదాలనుండి కార్మికులకు రక్షణ

ఢిల్లీ సభలో రాష్ట్రపతి ఉద్బోధ

న్యూఢిల్లీ, డిసెంబరు 11

కార్మికులకు పవిత్ర నిధిగా భావించాలని, వారి పని గంటలు ఎక్కువగా చేసే పద్ధతులు రద్దుచేయాలని పారిశ్రామిక యజమానులకు, కార్మికుల తమ పరిశ్రమలలో పాధ్యమైనంత రక్షణ చర్యలను తీసుకోవాలని రాష్ట్రపతి రాధాకృష్ణన్ నేడిక్కడ అన్నాడు.

ఇక్కడ మూడురోజులపాటు జరుగుతున్న 'పారిశ్రామిక శ్రేయత' మహాసదస్సు ప్రారంభోత్సవం చేస్తూ రాష్ట్రపతి ఈ విషయం చెప్పాడు.

పరిశ్రమలలో ప్రమాదాలను తొలగించడానికి తగిన ఆవకాశాలను ఈ మహాసదస్సు పరిశీలించుచుంది. పారిశ్రామికాభివృద్ధికి కార్మికులు మూలాధారమనీ, ఆ కార్మికులకు రోజువారీ విధానాలను మానాలని ఆయన అన్నారు.

పరిశ్రమలలో సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న సమయంలో, ప్రమాదాలను నివారించడంలో గూడా దృష్టి పెట్టాలని ఆయన అన్నారు.

ఈ మహాసదస్సు అధ్యక్షత వహించిన కార్మికమంత్రి శ్రీసంజీవయ్య ప్రసంగిస్తూ పరిశ్రమలలో ప్రమాదాలు యెలా సంభవించాయో వివరించారు.

నడిచే రైలు నుండి ముష్టివాని త్రోసివేత

మృతి చెందినా ఖాతరు చేయని దారుణోదంతం

రాజమండ్రి, డిసెంబరు 11

డిసెంబరు 5 వ తేదీన రైలు 46 బస్తాలో కొంతమంది టిక్కెట్టులేని ప్రయాణం చేస్తున్నారట! అ బండి [illegible] శ్రీ రెడ్డి అనే టిక్కెట్టు కలెక్టరు టిక్కెట్టులేని యీ ముష్టివాళ్ళను బండిలో నుండి దింపివేయబోగా, పోలీసులు అడ్డుచెప్పటం గాని చేయక, వారినొట్టి, సిగరెట్టుతోకాల్చి వారిని నానా హింసలు పెట్టాడు. ఆపని రాజమండ్రి యార్డు దగ్గర జరుగుతుండగా యీ టిక్కెట్టు కలెక్టరు, అముష్టివాడు తెచ్చుకొన్న దియ్యపు బూటను, ఆ ముష్టివాడిని తన్ని బండినుండి క్రిందకు త్రోసేశాడు. ఆ ముష్టివాడు చచ్చిపోయాడు. కాని బండిని దింపలేదు. ఆ ముష్టివాని చావుకు కారణాలను సందాయతీలో యేమిరాస్తయిందారో తెలియదుగాని, టిక్కెట్టు కలెక్టరు దుర్మార్గానికి మాత్రం ఆ ముష్టివాడు గురైనాడు. ప్రభుత్వంగాని, రైల్వే అధికార్లుగాని యీ విషయమై విచారణ జరిపించడం అవసరమని ఎలుపు దామిత్తున్నారు. (ఎ.ని.)

రైతులకు మరింత సహకారం

పశుసంవర్ధక శాఖాధికారి సన్మాన సభలో విజ్ఞప్తి

విజయవాడ, డిసెంబరు 11

కృష్ణాజిల్లాలో పశు సంవర్ధక పథకాలకు లక్ష రూపాయలు హెచ్చింపబడుతున్నదనీ, కాని ఆ పెట్టుబడులపై వచ్చే లాభాలు దాలా తక్కువగానూ, అసంతృప్తికరంగానూ వుంటున్నాయనీ గుడివాడ పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ యర్నేని వెంకటేశ్వరరావు చెప్పాడు.

పశు సంవర్ధక శాఖాధికారి డా. పి. కృష్ణారావును కృష్ణా జిల్లా పశుసేవకుల సంస్థ విజయవాడలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో మాట్లాడుతూ ఆయన పై విధంగా చెప్పాడు.

డా॥ కృష్ణారావును పశు సంవర్ధకశాఖాధికారిగా నియమించిన తర్వాత, ఆయన విజయవాడను సందర్శించడం ఇదే ప్రథమం. ఆ పదవిని నిర్వహించిన వారిలో పాంకేతికంగా విద్య నభ్యసించిన వారిలోకూడా కృష్ణారావు మొదటివాడు.

పశు సంవర్ధకశాఖ అధికారులలో పరస్పర సమన్వయంలేదనీ, ప్రజలావసరాలనుగుర్తించవలె అధికారి, తన కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహించలేడనీ చెప్పాడు. ఆహార రంగంలో దేశం నేడున్న తీవ్ర పరిస్థితుల్లో తమ బాధ్యతలను గుర్తించనిదే లేదనీ అధికారులే తెలుసుకోవలసి వుంటుందని అన్నాడు.

పథకాల ఎజమాన్యానికి రైతులు ఏమి చెయ్యాలనికైనా సిద్ధంగా వున్నారనీ, కాని అధికారుల మాత్రం వారి అవసరాలను గురించడం లేదనీ ఏ పథకమైనా విజయవంతం కావాలంటే రైతులతో అధికార్లు పూర్తిగా సహకరించవలసినయ్యాలని చెప్పాడు.

కోళ్ళ పెంపక క్షేత్రాలకుగాను ఆహారం దొరకటానికి ప్రభుత్వం ఏర్పాటు చెయ్యాలనీ, అప్పుడు సబ్సిడీలు యివ్వడంలో పరిరక్షించే మరుతులను మరింత ఉదారంగా వుండేటట్లు చూడాలనీ, మందులు పరిపాలన సప్లైయి చెయ్యాలనీ శ్రీ పొట్లూరి గోపాలకృష్ణయ్య చెప్పాడు. అప్పుడు పుంజాలు చెయ్యడంలో అనవసర జాప్యం జరుగుతోందనీ, అందుకు అధికార్లలో వున్న అలక్ష్యభావం కారణమనీ అన్నాడు.

రైతులు అధికంగా గుడ్లను, పాలను, మాంసాన్ని ఉత్పత్తి చేయడానికి అధికార్లు సహాయపడాలనీ పశు సంవర్ధకశాఖ సహాయ కాంకారి డా॥ పి. యస్. ప్రకాశరావు అడిగినాడు.

లోన్ అప్లికేషన్లు వెంటనే కాంక్షను ఆయేలా చూస్తానని పశుసంవర్ధకశాఖ సహాయ కాంకారి డా॥ యు. కాసేశ్వరరావు చెప్పాడు. సుమారు 15 రోజుల క్రితం రు. 150 ల నుండి రు. 300 ల వరకు అప్పులివ్వడానికి ఒక పథకం రూపొందించబడిందనీ, గుడివాడలో కోళ్ళ ఆహారం ఉత్పత్తిచేయడానికి ఒక ఫ్యాక్టరీ నిర్మాణదశలో వుందని చెప్పాడు.

పశువులకు సంబంధించిన విషయాల్లో అధికార్లు మెరుగైన శ్రద్ధ వహించాలని చెప్పి, రివ్యూటీ డైరెక్టరు డా॥ డి. సంజీవరెడ్డి సభికులకు స్వాగతం చెప్పాడు.

కరస్పాండెంట్సు కార్యక్రమాన్నుండి తమను విడువదీ చేయవలసిందిగా వెటర్నరీ అసిస్టెంటు సర్జన్ శ్రీ శంకర్రావు అధికార్లను విజ్ఞప్తి చేశాడు.

"హెల్థాలజిస్టుల" సంఘం 15 వ వార్షిక సమావేశం

18 న గుంటూరులో

గుంటూరు, డిసెంబరు 11

అఖిలభారత 'హెల్థాలజిస్టుల' సంఘం 15 వ వార్షిక సమావేశం గుంటూరులో డిసెంబరు 18 న జరుగనున్నది.

సమావేశాన్ని రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి శ్రీ శివరామప్రసాద్ ప్రారంభిస్తారు.

శ్రీ యస్. నారాయణ (పసంద ఆరోగ్య సంస్థ ఆగ్నేయాసియా ఆరోగ్య కేంద్రం) ఢిల్లీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

భారత ప్రభుత్వ ఆరోగ్య శాఖ డైరెక్టరు జనరల్ శ్రీ కె. యస్. రావు శాస్త్రీయ భాగ సమావేశాలకు ప్రారంభోత్సవం చేస్తారు.

ఆంధ్రప్రదేశ్ వైద్య శాఖ డైరెక్టరు డా॥ ఎ. టి. యం. అబ్దుల్ ఖాదర్ 'సానిటేషను' అధ్యక్షత వహిస్తారు.

ఈ సమావేశం గుంటూరు మెడికల్ కాలేజీలో జరుగుతుంది.

డా॥ పి. నరసింహారావు అధ్యక్షుడుగానూ, డా॥ రి. భాస్కరరెడ్డి కార్యదర్శిగానూ ఏర్పడిన ఆహ్వాన సంఘం సమావేశ ఏర్పాట్లను చూస్తున్నారు.

మోటారు బండ్ల చట్టం సవరణ

రాజ్యసభలో బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, డిసెంబర్ 11

మోటారు వాహనాల చట్టాన్ని సమగ్రంగా సవరించేటందుకోసం వుద్దేశించిన ఒక బిల్లును రవాణా శాఖామంత్రి శ్రీ రాజబహదూర్ నేడు రాజ్యసభలో ప్రతిపాదించారు.

రవాణా సంస్థల పునర్వ్యవస్థీకరణ సంఘం, వాహనాల ఇన్సూరెన్సు వ్యాప్తి సంఘ మొదలైన కొన్ని కమిటీలు చేసిన సిఫార్సులను యీ బిల్లులో పొందుపరిచారు.

కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటా

రు. 750 కోట్లు పెంచే 3 బిల్లులకు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 11

నాలుగో ఫైనాన్స్ కమిషన్ రూపొందించిన పథకం క్రింద కేంద్రం వసూలుచేసే వివిధ పన్నులలో నుండి ఎక్సైజ్ సుంకాలలో నుండి నాలుగో ప్రణాళిక కాలంలో అదనంగా మరో 750 కోట్ల రూపాయల డబ్బు లభించవచ్చు.

ఈ విషయాన్ని కేంద్ర ప్రణాళికామంత్రి శ్రీ గుల్జారీలాల్ నేడు రాజ్యసభలో వెల్లడిచేశాడు.

కేంద్ర ఎక్సైజు, ప్రత్యేక పరుగుపుంపిన విధించే అదనపు సుంకాలు, ఎస్టేటు డ్యూటీల విషయంలో ఫైనాన్స్ కమిషన్ సిఫారసులను చదబద్ధంచేస్తూ మంత్రి మూడుబిల్లులను సభకు సమర్పించాడు.

అదాయపుపన్ను వసూలే, సహాయక గ్రాంట్ల చెల్లింపు విషయంలో కమిషన్ చేసిన సిఫారసులను అమలుపరుస్తూ రాష్ట్రపతి యిచ్చిన ఉత్తరువు విచ్చాడు, అని ఆయన తెలియజేశాడు.

లోక్‌సభ యిచ్చిన సవరణలతో ఆమోదించిన యీ మూడు బిల్లులను రాజ్యసభ దృవీకరించింది.

సోవియట్ సెట్ మామ్ అస్వస్థత

ప్రాగ్, డిసెంబరు 11

ప్రముఖ ప్రాగ్ నవలా రచయిత, నాటక రచయిత అయిన జోసెఫ్ సెట్ మామ్ అస్వస్థత నిమిత్తం ఆయన వయోధిక సెక్రటరీ అంటోనిన్ సోకోల్ నేడు తెలియజేశాడు.

జోసెఫ్ సెట్ మామ్ వయస్సు 81 సంవత్సరాలు. సెప్టెంబరు ఆంగ్లో అమెరికా హాస్పత్రిలో చికిత్సను చేస్తారు.

విశాఖజిల్లా పరిషత్తు ఉద్యోగుల కాలనీ

విశాఖపట్నం, డిసెంబరు 12

ఆంధ్ర గవర్నర్ శ్రీ మర్రిచెన్నారెడ్డి విశ్వ మొన్న ఇక్కడ విశాఖజిల్లా పరిషత్తు అవసరాలకు ఉద్యోగులకోసం నిర్మించిన భవనాలను ప్రారంభోత్సవం జరిపారు.

పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నం నగరాన్ని గృహవసతి దాదాపుకు సమస్య. పరిష్కరించాడు తమ ఉద్యోగులకు యీ సౌకర్యాన్ని కల్పించేందుకు దొరవ ప్రదర్శించినందుకు అనుకు పరిషత్తు నిర్వాహకులను అభినందించారు.

సింహళంలో విద్యార్థులపై పోలీసు కాల్పులు

పందమందికి గాయాలు

కొలంబో, డిసెంబరు 11

సెంట్రేనియా పట్టణమ్లో సమ్మె చేస్తున్న సింహళ విశ్వవిద్యాలయ విద్యార్థుల మీద, యీ రోజు పోలీసులు కాల్పులు జరిపారు. విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ నివాస గృహానికి నిప్పుపెట్టడానికి ప్రయత్నించగా కాల్పులు జరిగాయని తెలుస్తున్నది.

ఇంతకుముందు విద్యార్థులపై లాఠీఛార్జి జరిపినట్లు ప్రయోగాలు జరిగినవి. పందమంది విద్యార్థులు యింకా కొంతమంది పోలీసులు సింహళీయులలో గాయపడ్డారని వారిని హాస్పిటల్‌కు చేర్చడం జరిగిందని పోలీసులంటున్నారు.

విశ్వవిద్యాలయ ఆవరణను వెంటనే మూసివేయాలని, పరిస్థితి ఉద్రేకకరంగా వున్నట్లు అధికారులు ప్రకటించినట్లు తెలుస్తున్నది.

విద్యార్థుల డిమాండ్లు

బయట యితర సంస్థలకు, తమ సంస్థలకు అనుబంధంగా వుండడానికి, స్వతంత్ర ప్రకటనలు యివ్వడానికి స్వాతంత్ర్యం కల్పించాలని యీ విశ్వవిద్యాలయ విద్యార్థులు డిసెంబరు 7 నుండి సమ్మె చేస్తున్నారు. ఈ సమ్మెలో 5 వేల మంది విద్యార్థులు పాల్గొంటున్నారు.

సౌరాష్ట్ర విశ్వవిద్యాలయ నిర్మాణానికి బిల్లు

గుజరాత్ శాసనసభ ఆమోదం

అహమ్మదాబాద్, డిసెంబరు 10

సౌరాష్ట్ర విశ్వవిద్యాలయం అనే పేరుతో ఒక విశ్వవిద్యాలయాన్ని నిర్మించడానికి గుజరాత్ శాసనసభ ఒక అధికార బిల్లును ఆమోదించింది.

ఈ విశ్వవిద్యాలయం రాష్ట్రంలో అనవ విశ్వవిద్యాలయం అవుతుంది. జామనగర్‌లో ఆయుర్వేద విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిశ్చయించింది. వచ్చే గురువారం నాడు దానికి సంబంధించిన బిల్లు శాసనసభలో ప్రవేశ పెట్టబడుతుంది.

తరుణవయస్కుల విదేశీచదువులపై కేంద్రం ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 11

20 సంవత్సరములలోపు విద్యార్థులను విద్యాభ్యాసానికి విదేశాలకు పంపించేందుకు కేంద్ర ప్రభుత్వం అనుకూలంగాలేదనీ, అలాంటివారికి భారతదేశంలోనే విద్య గరపవచ్చునని మన్యూఢిల్లీలో యీరోజున్నత్రా ప్రకటన వెలువడింది. పరిశ్రమ విద్యా సంస్థలవాడు విదేశాలు పోవడానికైతే, చదువుకొన్న విద్యార్థులకు ఉపకారవేతనాలు కల్పించడ వలసిందిగా తెలియచేస్తున్నాడనీ. అలాంటివారు కేంద్ర విదేశీ వ్యవహారాల సూత్రత్వ శాఖలోగాని, లేక విద్యాశాఖలోగాని సంప్రదించవలసి వుంటుందని ఈ ప్రకటనలో తెలియ చేయబడింది.

కాశ్మీర్‌కు కేంద్ర చట్టాల వర్తింపు బిల్లు

వచ్చేపార్లమెంటు సమావేశంలో

న్యూఢిల్లీ, డిసెంబరు 11

జమ్మూ - కాశ్మీరు రాష్ట్రానికి కేంద్రచట్టాలను అమలుపరిచేటట్లు ఒక బిల్లును కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తోందని హోంశాఖ సహాయ మంత్రి శ్రీ జె. జుల్లాలాల్‌హతీ నేడు రాజ్యసభలో చెప్పాడు.

వచ్చే పార్లమెంటు సమావేశంలో ఆ బిల్లు ప్రవేశ పెట్టబడుతుందని శ్రీ హతీ జరుపుతూన సమాధానమిస్తూ చెప్పాడు.

జపాన్‌లో వ్యవసాయ శిక్షణకు కేరళ రైతులు

ప్రభుత్వం పంపనున్నట్లు వెల్లడి

ఎర్నాకుళం, డిసెంబరు 10

వచ్చే పంటకాలం ప్రారంభంలో 53 మంది రైతులను వ్యవసాయ పద్ధతులలో శిక్షణకు జపానుకు పంపుటకు కేరళ ప్రభుత్వం ఆలోచిస్తోంది.

ఇక్కడికి 21 మైళ్ళ దూరంలోవున్న వెంగమనాడులో జరిగిన భారత-జపాన్ వ్యవసాయ సహకార ప్రదర్శనను కేరళ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి శ్రీ యు. జనార్దనన్ నాయర్ ప్రారంభిస్తూ పై విషయం చెప్పాడు.

పాలేరు పరికరాలు వ్యవసాయం చేయబడుతున్న సుమారు 1000 ఎకరాల అరటి, కొబ్బరి తోటల ప్రదర్శన ఏర్పాటు చేయనున్నామని చెప్పాడు.

రణంలో ఉద్యోగులకోసం నిర్మించిన భవనాలను ప్రారంభోత్సవం జరిపారు.

పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నం నగరాన్ని గృహవసతి దాదాపుకు సమస్య. పరిష్కరించాడు తమ ఉద్యోగులకు యీ సౌకర్యాన్ని కల్పించేందుకు దొరవ ప్రదర్శించినందుకు అనుకు పరిషత్తు నిర్వాహకులను అభినందించారు.

ఖమ్మం హోటల్‌నుండి ఇద్దరు కార్మికుల తొలగింపు

ఖమ్మం, డిసెంబరు 10

ఖమ్మం పట్టణంలోని 'హోటల్ కీర్తి'లో ఒక సంవత్సరం నిర్విరామ కృషి పనిచేయుచున్న సత్యం, నల్లపు అనే ఇద్దరు కార్మికులను దేనికు ప్రకటనలు లేకుండ ఉన్నట్టుండి తొలగించినట్లుగా తెలియుచున్నది. (వి. వి.)

శ్రీ దాదు, శ్రీరామమూర్తి, శ్రీ అప్పన్న నిప్పన్నదొర, శ్రీ రాదునాథ్ శ్రీ సీతారామయ్యగారు, శ్రీ విజయుగారి సుబ్బరాజు, సమావేశంలో పాల్గొని ప్రసంగించారు.

శబరి ప్రాజెక్టు కార్మికులపై పోలీసు లాఠీఛార్జి

చిత్తూరుజిల్లా, డిసెంబరు 11

శబరిగిరి ప్రాజెక్టు పనిచేస్తూ సమ్మె చేస్తున్న కార్మికులపై పోలీసులు లాఠీఛార్జి జరిపారని కార్మికుల ప్రతినిధి ఒకరు తనకు సమాచారం పంపుతూ వేడికుంట తిరువనంతపురం జిల్లా మార్కెట్టు కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ కె. పి. కోశలరామదాస్ తెలియజేశారు. సమ్మెచేయుచుంది కార్మికులకు గయాలు తగిలినట్లు సమాచారం తెలియవస్తున్నదని అయన చెప్పాడు.

ఈ ప్రాంతంలో పోలీసు దౌర్జన్యకర్మలు మితిమీరి పోతున్నాయని ఆయన ఆరోపించారు. తమకు సమస్యల పరిష్కారానికి ఏ ఒక్కటీ త్రిపాక్షిక సమావేశం జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

గొంతుగనొప్పి?
పెప్స్ తీసుకోండి!

పెప్స్ విక్టోరియా మెల్లగా కరుస్తూండండి. అందరి కమనకరమైన ఆరోగ్యకరంగా పైన ఆవిరులను అస్వాదించండి వెంటనే మీకు మీరాశ కలుగుచు దీని వలన గొంతుగ నొప్పి మరియు రొమ్ము కందరి నొప్పుల నివారణకలుగును... దగ్గు మరియు జలుబు కలుగకుండే క్రిములను నిర్మూలించుటకు ఇది సహాయపడును. మీరు త్వరితంగానే నివారణను పొందగలరు

★ జలుబు మరియు గొంతుగ నొప్పికి లాజెంజీకు పైనది.
★ పిల్లలకు సురక్షితమైనది.
★ అన్ని జనరల్ స్టోర్స్ మరియు కెమిస్టుల వద్ద లభించును.

పెప్స్
శీఘ్రముగా నివారణ నొసగును.

SHBI-FP-2 TEL

ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు: మెస్సర్సు వినోద్ & కం. 15/9/521-24, జవహర్‌లాల్ నెహ్రూరోడ్, (మహబూబ్‌గంజ్) P. B. నెం. 143. హైదరాబాద్-12.

కెంప్‌వారి తామర మందు
చర్మ, చీడ వ్యాధులకు

కెంప్ అండ్ కం. లి.
బొంబాయి-28

KC-4196 TEL

హాస్పటల్‌లో ఐదు వారాలు

MMGI అతడికి వారానికి రూ 400 లు చెల్లించారు అతడు తన MMGI పెరసనల్ ఆక్సిడెంట్ పాలసీకి నెలకు రూ 10 లు మాత్రమే చెల్లించాడు

ఏదైనా ప్రమాదం కల్గినప్పుడు అతి శీఘ్రకాలంలో తమ క్లెయిము లప్పీ చెల్లింప బడాలని పీపాదారులు కోరుకుంటారు. ఎంతమాత్రం ఆలస్యమైనాసరే అతని ఆర్థిక వ్యవస్థ తారుమారై పోతుంది.

MMGI నేడు భారతదేశంలో అతి త్వరగా అభివృద్ధి పొందుతూన్న ఇన్సూరెన్స్ కంపెనీ అయింది అంటే పథకాలలో వీరు అన్ని క్లెయిములను తీర్చు చేస్తారని తామే ప్రత్యక్షంగా సేవా సహాయం చేస్తారని కాతాదారుల దృఢనమ్మకమే కారణము.



మద్రాసు మోటార్ & జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ 52 పీటర్స్ రోడ్డు, మద్రాసు-14

TVS

బ్రాంచీలు: బెంగళూరు • బొంబాయి • బళ్లారి • కలకత్తా • కోయంబత్తూరు • కార్వార్ • కడలూరు • కాకినాడ • గోవా • హుబ్లి • మదురై • మంగళూరు • నెల్లూరు • సేలం • శ్రీరంగాపురం • తిరువనంతపురం • తిరునెల్వేలి • త్రివేంద్రం • వెల్లూరు • విజయవాడ • విశాఖపట్టణము.

JWT/MMGI/9363

విశాలాంధ్ర విద్యాన సమితి తరపున ఎడిటర్ (ఇంచార్జ్), అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్ విజయవాడ - 4. ప్రచురణ సంపాదకులు, ఏటూరుపాడు బలరామమూర్తి.